


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 09-11-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 51 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## జవాన్లే దేశానికి రక్ష

- వీర సైనికులకు ప్రధాని దీపావళి శుభాకాంక్షలు
- కోట్లాదిమంది భారతీయులకు భద్రత
- కేదార్‌పురి పునర్నిర్మాణ పనుల పర్యవేక్షణ
- కేదార్‌నాథ్‌ని దర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లో భారత్ చైనా సరిహద్దులోని హార్సిల్‌లో ఆర్మీ, ఐటీబీపీ జవాన్లను ప్రధాని మోదీ కలుసుకుని వారికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఎత్తైన శిఖరాలపై మంచును సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తిస్తున్న జవాన్లు దేశానికి బలం అని మోదీ కొనియాడారు. 125 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తుకు, వారి కలలకు జవాన్లు భద్రత నిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కేదార్‌నాథ్‌ను సందర్శించి దైవ దర్శనం చేసుకున్నారు. కేదార్‌పురి పునర్నిర్మాణ పనులను మోడీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను మోదీ తిలకించారు. దీపావళి సందర్భంగా దేశ ప్రజలకు ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలను నింపాలని ఆకాంక్షించారు.

2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మోదీ కేదార్‌నాథ్‌ను సందర్శించడం ఇది మూడవ సారి కావడం గమనార్హం. కాగా, 2014లో ప్రధానిగా తొలి దీపావళిని ఆయన సియాచిన్‌లో సైనిక జవాన్లతో జరుపుకున్నారు. తదుపరి ఏడాది 1965 ఇండో-పాక్ యుద్ధం జరిగి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పంజాబ్ బోర్డర్‌లో సైనికులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఇక 2016లో ఇండో-టిబెటన్ బోర్డర్‌లో సరిహద్దు అవుట్‌పోస్ట్‌లో దీపావళి వేడుకలను సైనికులతో కలిసి జరుపుకున్నారు. గత ఏడాది జమ్మూ కశ్మీర్‌లోని గురెజ్‌లో సైనికులతో మాటామంతీ నిర్వహిస్తూ దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.

## దేశమంతా కార్తీక శోభ

- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- నదులలో పుణ్యస్నానాలు, కార్తీక దీపాలు
- శైవక్షేత్రాల్లో మార్మోగిన శివనామం
- ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు



అమరావతి: కార్తీక మాసం మొదటి రోజు కావడంతో ఉభయ రాష్ట్రాల్లోని భక్తులంతా తెల్లవారుజామున పుణ్య స్నానాలు ఆచరించి దగ్గరున్న ఆలయాలను దర్శించుకున్నారు. శివాలయాలన్నీ శివనామ స్మరణతో మార్మోగాయి. శ్రీశైలం, శ్రీకాళహస్తి, అమరావతి, ద్రాక్షారామం,

తరువాయి 2లో..

## లౌకికవాద శక్తులను ఏకం చేస్తాం

- నాలుగేళ్ల బిజెపి పాలనంతా సమస్యల వలయం
- కేంద్ర ప్రభుత్వ ఒత్తిడిలో ఆర్బీఐ, బ్యాంకింగ్ వ్యవస్థ
- సంక్షోభంలో పడిన ఆర్థిక, వ్యవసాయ రంగాలు
- కర్ణాటక ఉప ఎన్నికల ఫలితాలు శుభసూచకం
- దేవె గౌడకు బాబు శుభాకాంక్షలు
- అన్ని పార్టీల నేతలనూ కలిసిన సీఎం చంద్రబాబు నాయుడు



బెంగళూరు : మోదీ ప్రభుత్వంపై తీవ్రంగా పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు గురువారం జేడీఎస్ అధినేత, మాజీ ప్రధాన మంత్రి దేవె గౌడ, కర్ణాటక ముఖ్యమంత్రి, జేడీఎస్ నేత కుమారస్వామిలతో చర్చలు జరిపారు. అనంతరం వీరు ముగ్గురూ మీడియాతో మాట్లాడారు.

దేవె గౌడ మాట్లాడుతూ నాలుగేళ్ళ ఎన్డీయే పాలన చాలా సమస్యలను సృష్టించిందన్నారు. పెద్ద నోట్ల రద్దు, మోదీ ప్రభుత్వం వ్యవస్థలపై గురిపెట్టిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ సహా లౌకికవాద పార్టీల నేతలను కలిశారన్నారు. ఈ నేపథ్యంలో తమపై ఓ బాధ్యత ఉందన్నారు. లౌకికవాద పార్టీలన్నీ ఏకతాటిపైకి రావలసిన అవసరం ఉందని తెలిపారు.

చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దేవె గౌడ ఆశీర్వాదాలు, మద్దతు కోసం తాను ఇక్కడికి వచ్చానన్నారు. ఆయన ప్రధాన మంత్రిగా దేశానికి సేవలందించారన్నారు. తనకు ఆయన ఎంతో గౌరవం ఇచ్చారని, తాను దానిని మర్చిపోలేనని తెలిపారు. దేశాన్ని కాపాడటానికి కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి ముందుకు వచ్చారన్నారు. రెగ్యులేటరీ

తరువాయి 2లో..

## నోట్ల రద్దుకు రెండేళ్ల పూర్తి

- నల్లధాన్ని రూపుమాపాం, అవినీతిని అరికట్టాం
- ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాం
- కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ



న్యూఢిల్లీః పెద్ద నోట్ల రద్దు.. భారతీయులకు ఇది మర్చిపోలేని రోజు. దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక నిర్ణయం ప్రకటించిన రోజు. ఆ రోజు అర్ధరాత్రి నుంచి పెద్దనోట్లు ( రూ. 500, రూ. 1000) రద్దయ్యాయి. ఈ సంచలనం జరిగి నేటికి సరిగ్గా రెండేళ్లు. నల్లధాన్ని రూపుమాపడం, అవినీతిని అరికట్టేందుకు నోట్ల రద్దు నిర్ణయం తీసుకున్నామంటూ ప్రధాని మోదీ నాడు ప్రకటించారు. వివిధ రంగాలపై దీని ప్రభావం నేటికీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో దేశ ప్రజలందరూ నోట్ల రద్దు, తదనంతర పరిణామాలను గుర్తు చేసుకుంటూ విభిన్న

తరువాయి 2లో..

- పెద్దనోట్ల రద్దు చారిత్రక తప్పిదం
- యువతకు ఉద్యోగాలు కరువు
- దేశ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది - మన్మోహన్



న్యూఢిల్లీః మోడీ సర్కార్ పెద్ద నోట్లు రద్దు చేసి నేటికి రెండేళ్లు పూర్తయ్యాయి. ఈ నిర్ణయంతో ఆనాడు దేశమంతా ఇబ్బంది పడిన ఘటనను గుర్తు చేసుకుంటూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 2016 నవంబర్ 8న పెద్ద నోట్లు రద్దు అయ్యాయి. రెండేళ్ల క్రితం రద్దయిన పెద్ద నోట్ల ప్రభావం ఇప్పటికీ సామాన్యుడిపై ఉందని అన్నారు మన్మోహన్ సింగ్. అంతేకాదు పెద్ద నోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థ కుదేలైందని చెప్పారు ఈ ఆర్థికవేత్త.

పెద్ద నోట్ల రద్దు నిర్ణయం అనాలోచితమైనదిగా

తరువాయి 2లో..

### కలలకు ప్రతి రూపమే లక్ష్మీబాయ్ లండన్

వార్త 8వ పేజీలో..

## నేను నిర్దోషిని

- సిట్ నివేదికతో ఇది బయటపడింది
- ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖ: భూ కుంభకోణాలపై సిట్ ఇచ్చిన నివేదికతో తన నిర్దోషిత్వం బయటపడిందని ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ భూ కుంభకోణంపై ప్రభుత్వానికి సిట్ నివేదిక సమర్పించిన నేపథ్యంలో విశాఖలో గంటా మీడియాతో మాట్లాడారు. అడిగిన వెంటనే సిట్ విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను అనకాపల్లి ఎంపీగా ఉన్నప్పుడు ఏ ఆస్తులు ఉన్నాయో వాటితోపాటు ఈరోజు తన పేరిట ఉన్న ఆస్తుల వివరాలను ఎవరు అడిగినా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తన ఎదుగుదలను చూడలేకే ఆరోపణలు చేశారని గంటా మండిపడ్డారు.

విభజన తర్వాత రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేసిందని మంత్రి ఆరోపించారు. కడప ఉక్కు పరిశ్రమ విషయంలో చాలాకాలం ఎదురుచూశామన్నారు. విశాఖ రైల్వేజోన్, మెట్రో రైలు అంశాల్లో కేంద్రం న్యాయం చేయలేదని గంటా

తరువాయి 2లో..

## భూకుంభకోణం వెనుక 'దేశం' పెద్దలు



- సిట్ నివేదిక సక్రమంగా జరగలేదు
- నా పట్ల అపోహలు సృష్టింస్తున్నారు
- రికార్డుల ట్యాంపరింగ్ జరిగింది
- వైఎస్సార్‌సీపీ నేత మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం: విశాఖ భూకుంభకోణంపై సిట్ విచారణ సక్రమంగా జరగలేదని వైఎస్సార్‌సీపీ నేత ధర్మాన ప్రసాదరావు అభిప్రాయపడ్డారు. శ్రీకాకుళంలో విలేకరులతో మాట్లాడుతూ.. సిట్ నివేదికలో తన పేరు రావడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఇలాంటివి ఎదురవుతుంటాయని, అయినా తాను భయపడనని అన్నారు. వాటిని తామేం పట్టించుకోవడంలేదని, రెవెన్యూలో పనిచేసిన వారందరికీ తెలుసునని, రెవిన్యూ మంత్రి ఈ వ్యవహారాలు చూడరని అన్నారు.

ఇంకా మాట్లాడుతూ.. జిల్లాల్లో కలెక్టర్, ఇతర రెవెన్యూ అధికారుల అజమాయిషీలో ఉండే పనులను నాకు అంటగడుతున్నారు. ప్రజలలో నా పట్ల అపోహలు సృష్టించే ప్రయత్నమే ఇది. సిట్ విచారణ పేరుతో ప్రజల్ని మోసగిస్తున్నారు. అక్కడ రికార్డులు టాంపరింగ్ జరిగింది. టాంపరింగ్ గురించి ఎందుకు పరిశోధించలేదు. ప్రభుత్వ విచారణల్లో నిజాయితీ ఎక్కడుంది? భూ కుంభకోణాలను పోలీసులు ఎలా విచారిస్తారు? సిట్‌లో రెవెన్యూ అధికారులను ఎందుకు పెట్టలేదు? రికార్డుల ట్యాంపరింగ్ జరిగిందని

తరువాయి 2లో..




# సమస్యల పరిష్కారమే గ్రామదర్శిని ధ్యేయం



నాతవరం : సమస్యల పరిష్కారమే గ్రామదర్శిని ధ్యేయమని ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు అన్నారు. గురువారం వైబి.పట్నం గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. అంగన్వాడీ కేంద్రాలను, రేషన్ దుకాణాలను, పాఠశాలలను సందర్శించారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు గ్రామదర్శిని కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తహశీల్దార్ కనకారావు, ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, ఎంఇఒ అమృతకుమార్, ఏపిఒ శ్రీనివాస్, ఏపిఎం మంగ, ఏఒ చిరంజీవి, ఇతర శాఖల అధికారులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా




రోలుగుంట : డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని గురువారం రోలుగుంట మండల డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో రోలుగుంట తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ డప్పు కళాకారులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలన్నారు. జిఒ నెంబరు 199లో వయస్సు40 సంవత్సరాల వరకు అవకాశం ఇవ్వాలన్నారు. జిఒ 56 ప్రకారం వెంటనే అన్ని డివిజన్ కేంద్రాల్లో డప్పుల పండుగను నిర్వహించాలన్నారు. డప్పు కళాకారులు ఆకస్మాత్తుగా మరణిస్తే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, దేవాలయాలు ధర్మదాయశాఖలు అన్ని కమిటీలలోను డప్పు కళాకారులకు కమిటీ సభ్యులుగా నియమించాలన్నారు. డప్పు కళాకారులకు ఆర్టీసి, రైల్వేలో ప్రయాణ చార్జీతో పాటు రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిటి చయనులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు పి.కొండ బాబు, పి.స్వామి, అర్జున్, డప్పు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రావికమతంలో రెండు చోట్ల చోరీలు



రావికమతం : రావికమతం, గర్నికం గ్రామాల్లో రెండు చోట్ల భారీ దొంగతనాలు జరిగాయి. బాధితులు బండారు రమేష్, ఎం.సుబ్రహ్మణ్యం అందించిన వివరాల ప్రకారం రావికమతం రమేష్ జ్యూయలరీ వ్యాపారి మంగళవారం రాత్రి తాళాలు వేసుకొని వెళ్లామన్నారు. బుధవారం పేపర్లు వేసే కుర్రాళ్లు చూసి షాపు షెట్టర్ పైకి తేపి ఉందని తెలపడంతో వెంటనే చూశారు. దీనిపై వెంటనే రావికమతం ఎస్సై రామకృష్ణ సమాచారం అందించామన్నారు. షాపులో 5 కేజీలవెండి ఆభరణాలు, 3 కేజీల వెండి కడ్డిలు పోయినట్లు గుర్తించామని షాపు యాజమాని బండారు రమేష్ తెలిపాడు. అదేవిధంగా బుధవారం రాత్రి గర్నికం గ్రామంలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న ఎం.సుబ్రహ్మణ్యం ఇంట్లో దొంగలు పడి 16 తులాలు బంగారం దొంగలు అపహరించారు.

బాధితుడు అందించిన వివరాల ప్రకారం దీపావళి ఉత్సవాలు ముగించుకొని ఇంట్లో నిద్రిస్తుండగా రాత్రి 2 గంటల ప్రాంతంలో దుండగుడు బీరువాలో ఉన్న వస్తువులు తీసుకుపోతుండగా తన భార్య లక్ష్మిరాజ్యం అడ్డు తగలగా ఆమె గొంతు నులుముతుండగా కేకలు వేసిందని దీంతో దొంగపారిపోయాడన్నారు. బీరువాలో ఉన్న 16 తులాల బంగారం, 50 తులాల వెండా అపహరించినట్లు తెలిపారు. వెంటనే రావికమతం ఎస్సైకి సమాచారం అందించామన్నారు. దీనిపై కొత్తకోట ఇన్‌చార్జ్ సిఐ ఎల్.రేవతమ్మ వచ్చి దొంగతనాలు జరిగిన తీరును పరిశీలించారు.

అదే విధంగా విశాఖ నుంచి క్లూస్ టీమ్ వచ్చి రమేష్ జ్యూయలరీకి క్షుణ్ణంగా పరిశీలించి కొన్ని ఆధారాలు సేకరించారు.

# అల్లూరి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నర్సీపట్నం : మంత్రి అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్, రాజేష్ ఆధ్వర్యంలో అల్లూరి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో టౌన్ సిఐ సింహాద్రినాయుడు ప్రారంభించారు. అనంతరం సిఐతో పాటు ఎస్సై అశోక్‌కుమార్, రాజేష్‌బాబులు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువతకు ఇటువంటి టోర్నమెంట్‌ను ఎంతో అవసరమన్నారు. దీన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ టోర్నమెంట్‌కు 32టీములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న తనయుడు రాజేష్‌బాబు, టౌన్ ఎస్సై అశోక్‌కుమార్, పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగారు గుడి కట్టించండి




అనకాపల్లి : ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ గవరపాలెం సంతబయల అన్నపూర్ణమ్మ గుడి కట్టించాలని విజ్ఞప్తి చేస్తూ స్థానికులు విన్నూతన నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే పీలాను అన్నపూర్ణమ్మ వేడుకుంటున్నట్లు తయారు చేసిన బ్యానరును ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. ప్రతీ ఏటా అన్నపూర్ణమ్మ ఉత్సవాలను అత్యంత వేడుకగా దీపావళి నుండి నాగులచవితి వరకు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఆలయ ప్రాంగణంలో సామాజిక భవనం నిర్మించి, ఆలయ పరిసరాలను తొలగించారు. కాని అమ్మవారిని మాత్రం యదావిధిగా ఉంచరు. దీంతో ఆగ్రహం చెందిన స్థానిక యువకులు ఉత్సవాలను నిర్వహించకుండా, నిలిపివేసారు. కేవలం ఎమ్మెల్యే చర్య మూలంగానే ఉత్సవాలు జరగలేదని, దానికి ఆయనే బాధ్యత వహించాలని కోరుతూ ఉండే, బ్యానరును ఏర్పాటు చేసి, తమ నిరసనను తెలియజేసారు. ఇది అందరిని ఆకట్టుకుంటుంది.

# కిడ్నీ రోగులకు ఫించను పంపిణీ



అనకాపల్లి : పట్టణంలోని కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు స్థానిక ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ గురువారం 2500 రూపాయలు ఫించను అందజేసారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఫించను అందజేసారు. ప్రతీ నెల ఆమెకు ఫించను అందుతుందని ఈసందర్భంగా ఎమ్మెల్యే తెలియజేసారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కిడ్నీ రోగులకు 2500 చొప్పున నెల నెల అందజేయడం ప్రతీ ఒక్కరూ హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, జీవిఎంసీ అధికారులతో పాటు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

వాల్తేరు డివిజన్ నందు యాత్రి టికెట్ సువిధ కేంద్ర (YTSK) యొక్క ఎంపిక మరియు నియామకం కొరకు ప్రకటన

వాల్తేరు డివిజన్ అంతటా ప్రత్యేకంగా **ఐచేలి, జగదల్‌పూర్, కోరాపుట్, దామన్‌జోడి, టిక్రి, లక్ష్మీపూర్ రోడ్, నవరంగ్‌పూర్, శృంగవరపుకోట, అరకు, విశాఖపట్నం, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం టౌన్, సింగపూర్ రోడ్ & శ్రీకాకుళం రోడ్** మరియు ఏవైన ఇతర ప్రదేశములు వద్ద రిజర్వుడ్ మరియు అన్‌రిజర్వుడ్ టికెట్స్ రెండింటిని ప్యాసెంజర్ రిజర్వేషన్ సిస్టమ్ (PRS) మరియు అన్‌రిజర్వుడ్ టికెటింగ్ సిస్టమ్ (UTS) టెర్మినల్స్ ద్వారా జారీ చేయుట కొరకు **యాత్రి టికెట్ సువిధ కేంద్ర** (YTSK) యొక్క ఎంపిక మరియు నియామకం కొరకు నిర్దిష్ట నమూనాలో దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతా యోగ్యతలు భర్తీ చేయగల ఆసక్తికల వ్యక్తులు దరఖాస్తు చేయవచ్చును మరియు భర్తీ చేసిన దరఖాస్తులను అవసరమైన అటెస్టడ్ పేపర్లను జతపరచి నమూనా ప్రకారం సేవచేసే స్టేషన్ పేరు తెలియచేస్తు సీల్డు కవరులో ఉంచి **సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయం, వాల్తేరు డివిజన్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, DRM వారి ఆఫీసు బిల్డింగ్, దొండపర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, పిన్-530004** వారికి **10.12.2018న 1500** గంటలకు లేదా ఆలోగా చేరునట్లు ఏ పని దినమునైన సీల్డు బాక్సులో వేయవలెను.

దరఖాస్తులు దాఖలుకు ముగింపు తేదీ & సమయం: **10.12.2018న 1500** గంటలు మరియు దరఖాస్తులు తెరచు తేదీ & సమయం: **10.12.2018న 1530** గంటలు

దరఖాస్తు ఫారంలు **సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయం, వాల్తేరు డివిజన్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, DRM వారి ఆఫీసు బిల్డింగ్, దొండపర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, పిన్-530004** నందు ఉచితంగా లభిస్తాయి.

నియమము, నిబంధనల వివరములు యోగ్యత / అర్హతలు & దరఖాస్తు నమూనా కొరకు దయచేసి చూడండి వెబ్‌సైట్ **www.eastcoastrail.indianrailways.gov.in**

PR-378/A/18-19 డివిజనల్ కమర్షియల్ మేనేజర్ (Co-ord), వాల్తేరు.


# పేద కుటుంబాలకు సీతారాం చేయూత



అనకాపల్లి : నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు బీద కుటుంబాలకు గురువారం జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేయూత నందించారు. పట్టణంలోని ఏఎంసీ కాలనీలో ఉన్న ఆరుగురకి 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. అలాగే కశింకోట మండలానికి చెందిన పడాల లక్ష్మి అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో ఆమెకు బియ్యంతో పాటు కొంత నగదు సాయం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాడి బుజ్జి, సురభి హరీష్, శ్రీకాంత్, మళ్ల రాజా, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌరీ పరమేశ్వరుల నిలుపోత్సవం



అనకాపల్లి .. పట్టణంలో ప్రఖ్యాతి గాంచిన గవరపాలెం గౌరీ పరమేశ్వరుల నిలు పోత్సవం ఘనంగా జరిగింది. అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. చైర్మన్ సంతోష్ అప్పారావునాయుడు ఆధ్వర్యంలో మహిళలు యువకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి అమ్మవారిని తీసుకువచ్చి శతకం పట్టు వద్ద ఉన్న ఆలయంలో ప్రతిష్ఠించారు. ఈసందర్బంగా పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. అమ్మవారిని మోసేందుకు భక్తులు పోటి పడ్డారు.

దారి పొడువున అమ్మవారిని దర్శించుకుని, భక్తులు తరించారు.

మొదటి పేజీ తరువాయి

## దేశమంతా కార్తీక శోభ

సామర్లకోట, పాలకొల్లు, భీమవరంలోని శైవక్షేత్రాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. కృష్ణా, గోదావరి నదీ ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు కార్తీక దీపాలను నదిలోకి వదిలి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చన పూజలు నిర్వహించారు. ఈ నెల 11న కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో శివాలయాల్లో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉంది.

## లౌకికవాద శక్తులను ఏకం చేస్తాం

బాడీ అయిన ఆర్బీఐ ప్రస్తుతం ప్రభుత్వ ఒత్తిడిలో ఉందన్నారు. ఈడీ, ఆదాయపు పన్ను శాఖలను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఈ వ్యవస్థలను ఉపయోగిస్తూ గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయన్నారు. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందన్నారు. రూపాయి విలువ డాలర్‌తో పోల్చినపుడు దారుణంగా పడిపోయిందన్నారు. వ్యవసాయం సంక్షోభంలో పడిందన్నారు. మైనారిటీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలను, దేశాన్ని కాపాడాలన్న లక్ష్యంతో బెంగళూరు వచ్చానన్నారు. కుమారస్వామి, దేవె గౌడలతో తాను దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం గురించి చర్చించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తప్పకుండా కాపాడవలసి ఉందన్నారు. తన లక్ష్యం రాజకీయాలు కాదన్నారు. ఢిల్లీలో మీడియా తమ కార్యకలాపాలను ప్రసారం చేయడం లేదని ఆరోపించారు. ఇప్పుడిప్పుడే మీడియా ముందుకు వస్తోందని తెలిపారు. ప్రధాన మంత్రి అభ్యర్థి గురించి తప్పకుండా చర్చిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్ష పార్టీ అని తెలిపారు. దేవె గౌడ ప్రధాన మంత్రిగా పని చేసిన కాలంలో ఒక ప్రయోగం జరిగిందని తెలిపారు. సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సహా అందరినీ ఏకతాటిపైకి తీసుకొస్తామని చెప్పారు. ప్రస్తుతం ప్రారంభ ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

మోదీ ప్రభుత్వం తమకు నమ్మక ద్రోహం చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి, ఇవ్వలేదన్నారు. ఈ విషయాలన్నిటినీ అర్థం చేసుకోవాలని కోరారు. కర్ణాటకలో ఉప ఎన్నికల ఫలితాలు దేశ ప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తున్నాయని వివరించారు.

కుమార స్వామి మాట్లాడుతూ లౌకికవాద శక్తులను ఏకం చేయడం కోసం తాము చర్చలు జరిపినట్లు తెలిపారు. చంద్రబాబు, దేవె గౌడ రాజకీయ లెక్కలు చాలా బాగున్నాయన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా 1996నాటి పరిస్థితులు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## నోట్ల రద్దుకు రెండేళ్ల పూర్తి

అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. పెద్దనోట్లను రద్దు చేసి నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ స్పందించారు. నోట్ల రద్దును సమర్థించుకుంటూ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. డబ్బును స్వాధీనం చేసుకోవడం ప్రభుత్వ లక్ష్యం కాదని, ఒక పద్ధతి గల ఆర్థిక వ్యవస్థను తీసుకురావడం కోసమే పెద్ద నోట్లను రద్దు చేశామని జైట్లీ పేర్కొన్నారు.

నోట్ల రద్దు తర్వాత నుంచి పన్నులు ఎగవేయడం తగ్గిందని జైట్లీ తెలిపారు. దేశాన్ని డిజిటల్ లావాదేవీల వైపు తీసుకెళ్లేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని, దీని వల్ల పన్ను ఆదాయం, పన్ను చెల్లింపులు పెరుగుతాయని వివరించారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు 20 శాతం వరకు పెరిగాయని, ప్రత్యక్ష పన్ను వసూళ్లు కూడా వృద్ధి నమోదు చేశాయంటూ ఫేస్‌బుక్‌లో సుదీర్ఘ పోస్టు చేశారు.

ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న ఎన్నో నిర్ణయాల్లో నోట్ల రద్దు అత్యంత కీలకమైంది. ముందుగా భారత్ వెలుపల దాగి ఉన్న నల్లధనాన్ని ప్రభుత్వం టార్గెట్ చేసింది. పన్నుల చెల్లింపుల ద్వారా ఈ డబ్బును దేశంలోకి తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుంది. అలా చెల్లించనివారిపై నల్లధనం చట్టం కింద చర్యలు తీసుకుంటోంది. విదేశాల్లో భారతీయులకున్న బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలు ఇప్పటికే ప్రభుత్వానికి చేరాయి. చట్టాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు అని జైట్లీ పేర్కొన్నారు.

నోట్ల రద్దుపై ఎన్నో విమర్శలు వచ్చాయని, అయితే ప్రభుత్వ లక్ష్యం డబ్బును జప్తు చేసుకోవడం మాత్రం కాదని జైట్లీ వివరించారు. ఓ పద్ధతి గల ఆర్థిక వ్యవస్థను తయారుచేయడమే లక్ష్యంగా ఆ సాహసోపేత నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో బలహీన రంగాలను కూడా సంఘటితం చేశామని చెప్పారు. జన్‌ధన్ ఖాతాల ద్వారా దేశంలో చాలా మంది బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానమయ్యారని వెల్లడించారు.

మే, 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినపుడు ఆదాయపన్ను రాబడి మొత్తం రూ. 3.8 కోట్లుగా ఉంది. మా ప్రభుత్వ హయాంలో మొదటి నాలుగేళ్లలో అది రూ. 6.86 కోట్ల రూపాయలకు పెరిగింది. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారాన్ని కూడా గణనీయంగా తగ్గించాం. అదేసమయంలో పన్ను వసూళ్లు భారీగా పెరిగాయి. దేశ పౌరులకు మంచి జీవన విధానాన్ని అందించాం. మెరుగైన మౌలిక వసతులు, ఆదాయాన్ని సమకూర్చాం అంటూ జైట్లీ ట్విటర్‌లో పోస్టు చేశారు.

## నోట్ల రద్దుకు రెండేళ్ల పూర్తి

### మాజీ ప్రధాని మన్మోహన్

మన్మోహన్ అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం వల్ల నష్టమే వచ్చింది గానీ ఎవరికీ మేలు చేకూరలేదని చెప్పారు. పెద్ద నోట్ల రద్దు నిర్ణయం తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలు కాలక్రమంలో వెలుగు చూస్తున్నాయని చెప్పారు. పెద్ద నోట్ల రద్దుతో స్థూల దేశీయ ఉత్పత్తి ఒక్కసారిగా పడిపోయిందని చెప్పారు. అంతేకాదు ఇంకా దేశంలోని పలు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఇంకా పెద్ద నోట్ల రద్దు నుంచి తేరుకోలేదని ధ్వజమెత్తారు.

దేశ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది

పెద్ద నోట్ల రద్దుతో ఈ రోజు దేశ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందన్న మన్మోహన్ సింగ్... దీన్ని నుంచి పాఠాలు నేర్చుకుని ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకునేముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని లేదంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. మరోవైపు పెద్ద నోట్లు రద్దయి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కాంగ్రెస్ పిలుపు ఇచ్చింది. ఆర్థిక వ్యవస్థను పెద్దనోట్ల రద్దుతో అతలాకుతలం చేసిన ప్రధాని దేశప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

## భూకుంభకోణం వెనుక పెద్దల ప్రమేయం

అధికారులు గుర్తించారు. ముఖ్యమంత్రి రెండు జీఓలు జారీ చేశారు. బీజేపీ నేత ప్రశ్నిస్తే ఒక జీఓను రద్దు చేశారు. ముఖ్యమంత్రి సన్నిహితులు ఈ కుంభకోణంలో ఉన్నారు. అందుకే ఇలా వ్యవహరిస్తున్నారు. ప్రజల తరపున నిలదీస్తున్నానని, వైఎస్సార్ కుటుంబంతో సన్నిహితంగా ఉంటున్నానని నన్ను అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నారు. వాటికి నేను భయపడను. ప్రజల పక్షాన మాట్లాడుతున్నందుకు ప్రభుత్వం కక్ష సాధిస్తోందని వ్యాఖ్యానించారు.

నిబంధనలకు విరుద్ధంగా రాజధాని భూసేకరణ చేశారు. సుప్రీంకోర్టు స్విస్ ఛాలెంజ్ పద్ధతి వద్దంటే నీవు (చంద్రబాబు) సీఆర్‌డీఏ రూల్స్ మార్చి స్విస్ ఛాలెంజ్ పద్ధతే అనుసరించావు. అనుభవం తెచ్చిన పాలనలాగా ఇది లేదు. తప్పులు ఉంటే సరిదిద్దాలి. ల్యాండ్ పూలింగ్ విషయంలో ఫైల్ వేగంగా ఎలా కదిలింపాలనలాగా ఇది లేదు. తప్పులు ఉంటే సరిదిద్దాలి. ల్యాండ్ పూలింగ్ విషయంలో ఫైల్ వేగంగా ఎలా కది లింది. 500ఎకరాల సేకరణ వెనక పెద్దవాళ్ల ఎవరు? ఎంతమొత్తం చేతులు మారింది. వీటిని తేల్చలేదు. ప్రతిపాదించిన11 రోజుల వ్యవధిలోనే జీఓ ఎలా బయటకువచ్చింది. సిట్ దర్యాప్తు ఈ విధంగా సాగితే నిజాలు బయటకు వస్తాయా? సిట్ విచారణలో ప్రజలు అడిగిందేమిటి? మీరు చేసిందేమిటి? మీ అదుపాజ్ఞలలో ఉన్న పోలీ సులకే ఈ కేసులో చర్యలు తీసుకోమనే అధికారం ఇస్తారా? నిజానికి ఎన్టీఆర్ సీఎంగా మీరు (చంద్రబాబు) రెవెన్యూ మంత్రిగా ఉన్నపుడు1994,నవంబర్లో జారీ అయిన జీఓ ప్రకారమే ఇది జరిగింది. అసైన్డ్ ల్యాండ్స్, ఫ్రీడమ్ ఫైటర్స్, ఎక్స్ సర్వీస్ మెన్ల భూములకు సంబంధించి ఆ జీఓ మీ ఆదేశాలమేరకు జారీ అయింది. 1977లో జారీ అయిన జీఓ ప్రకారం ఏ భూములను విక్రయించే అధికారం లేదు. సిట్ రిపోర్ట్ లో తప్పుడు పనులకు పాల్పడిన ప్రభుత్వంలోని పెద్ద ఎవరో ఎందుకు తేల్చలేదని పలు ప్రశ్నలు ధర్మాన లేవనెత్తారు.

## నేను నిర్దోషిని

. 500ఎకరాల సేకరణ వెనక పెద్దవాళ్లఎవరు? ఎంతమొత్తం చేతులుమారింది. వీటిని తేల్చలేదు. ప్రతిపాదించిన11 రోజుల వ్యవధిలోనే జీఓ ఎలా బయటకువచ్చింది. సిట్ దర్యాప్తు ఈ విధంగా సాగితే నిజాలు బయటకు వస్తాయా? సిట్ విచారణలో ప్రజలు అడిగిందేమిటి? మీరు చేసిందేమిటి? మీ అదుపాజ్ఞలలో ఉన్న పోలీసులకే ఈ కేసులో చర్యలు తీసుకోమనే అధికారం ఇస్తారా? నిజానికి ఎన్టీఆర్ సీఎంగా మీరు(చంద్రబాబు) రెవెన్యూ మంత్రిగా ఉన్నపుడు1994,నవంబర్లో జారీ అయిన జీఓ ప్రకారమే ఇది జరిగింది. అసైన్డ్ ల్యాండ్స్, ఫ్రీడమ్ ఫైటర్స్, ఎక్స్ సర్వీస్ మెన్ల భూములకు సంబంధించి ఆ జీఓ మీ ఆదేశాలమేరకు జారీ అయింది. 1977లో జారీ అయిన జీఓ ప్రకారం ఏ భూములను విక్రయించే అధికారం లేదు. సిట్ రిపోర్ట్ లో తప్పుడు పనులకు పాల్పడిన ప్రభుత్వంలోని పెద్ద ఎవరో ఎందుకు తేల్చలేదని పలు ప్రశ్నలు ధర్మాన లేవనెత్తారు.

# విద్యార్థి దశనుండే క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు



విశాఖపట్నంః విద్యార్థి దశనుండే క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలనధిరోహించవచ్చునని విశాఖ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు. బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా సీతమ్మధార గురుద్వార జంక్షన్‌లోగల వసంత బాల విద్యోదయ హైస్కూల్ సెమినార్ హాలులో గురువారం పాఠశాల విద్యార్థులకు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహిద్దాం పేరిట సదస్సు నిర్వహించారు. దీనికి దామోదరరావు, నగర ఎస్‌సి, ఎస్‌టి సెల్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ జి. ప్రేమకాజల్, ఐసిడిఎస్ అసిస్టెంట్ ప్రాజక్ట్ డైరెక్టర్ వై. సునంద, ప్రముఖ చైల్డ్ న్యూరో సైక్రియాట్రిస్ట్ డా. బి. రమేష్ బాబు, సైకాలజిస్ట్ డా. కె. జగ్గారావు, సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాంలు జ్యోతిప్రజలన చేసి సదస్సు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎస్. దామోదరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులు, సమాజంలోని సత్ప్రవర్తన కల్గిన వ్యక్తులు సూచనలు సలహాలతోనే ప్రణాళికాయుతంగా అడుగులు వేసిననాడు బాల్యం నుండే భవిష్యత్తు స్వర్గమయంగా తయారవుతుం దన్నారు.

నగర ఎస్‌సి, ఎస్‌టి సెల్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ప్రేమకాజల్ మాట్లాడుతూ బాలల హక్కులకు విఘాతం కలగకుండా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం లాంటి ఎన్నో సంస్థలు సంఘటితపరుస్తున్నాయన్నారు. ఐసిడిఎస్ ఎపిడి సునంద మాట్లాడుతూ సాంకేతిక పెరుగుదలను దృష్టిలో ఉంచుకో కుండా ఎదిగే కొద్ది ఒదిగి ఉండడాన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ప్రముఖ పిల్లల న్యూరోసైక్రియాట్రిస్ట్ డా. రమేష్‌బాబు, జగ్గారావులు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగి ఎంతో ధైర్యసాహసాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.

సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం మాట్లాడుతూ బాల్యంనుంచే మంచి బుద్దులు కలిగి ఉండి సమాజ నిర్దేశకులు వారిని ఉన్నత శిఖరాలనందుకునేలా చేసిననాడు వారు ఉన్నత పౌరులుగా తీర్చిదిద్బడతారన్నారు.

ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి. శకుంతల, డియల్‌ఎస్‌ఏ ప్యానెల్ న్యాయవాది జె. వీరలక్ష్మి, సిఆర్‌పిఎఫ్ సభ్యులు వేణుగోపాల్, పద్మావతి, పాఠశాల కరస్పాండెంట్ సురేష్, ప్రధానోపాధ్యాయులు కె.వి. లక్ష్మి, ఉపాధ్యాయులు కమలాకర్, ఉషారాణి, వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాఖ భూకుంభకోణంలో

# పెద్దలను తప్పించటం దుర్మార్గం

విశాఖపట్నంః రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విశాఖపట్నం భూకుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన దర్యాప్తు నివేదికను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ కుంభకోణంలో ప్రధానపాత్రదారులైన అధికారపార్టీకి చెందిన ముఖ్యమైన నాయకులందర్ని తప్పించటాన్ని సిపిఐ(ఎం) నగర కార్యదర్శి బి. గంగారావు ఖండించారు. ఈ సందర్భంగా విశాఖలో జరిగిన భూకుంభకోణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్ బృందం 6 నెలలు విచారణ జరిపి 2018 జనవరి 29న నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేస్తున్న ఈ అక్రమ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఇది నీతిమాలిన చర్యగా సిపిఐ(ఎం) భావిస్తున్నది. అక్రమంగా తప్పించిన బడానాయకులందరీపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిట్ ఈ విచారణలో మొత్తం 10వేల ఎకరాలు ప్రభుత్వ, ప్రయివేట్ భూములు కబ్జాలు, 55 నిరభ్యంతర పత్రాలు అడ్డుగోలుగా జారీ చేయడాన్ని గుర్తించింది. అధికారపార్టీ చెందిన గంటా శ్రీనివాసరావు, పీలా గోవింద్, బండారు సత్యన్నారాయణమూర్తి, వెలగపూడి రామకృష్ణబాబు, వాసుపల్లి గణేష్‌కుమార్‌తో పాటు ఇతర బడానాయకుల పేర్లు ఇందులో తప్పించారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

### మెట్రోరైల్ ప్రయివేట్‌కివ్వొద్దు

8300 కోట్ల విలువగల విశాఖ మెట్రోరైలు నిర్మాణం, నిర్వాహణను ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) పేర ప్రైవేట్ సంస్థలకివ్వాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దీనిని సిపిఐ(ఎం) పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న దీనిని బిజెపి అమలు చేయకుండా విశాఖ ప్రజలను మోసం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే మెట్రోరైలు నిర్మాణం చేపట్టాలని సిపిఐ(ఎం) పార్టీ డిమాండ్ చేస్తున్నదని జిల్లా కార్యదర్శి కె. లోకనాథం డిమాండ్ చేస్తున్నారు.

# రెండు నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే వాసుపల్లి అండ

పేదల వైద్యానికి రూ. 2 లక్షలు

పేద కుటుంబాల్లో ఎవరైనా అనారోగ్యంబారిన పడితే ఫోన్ చేయండి



విశాఖపట్నంః పేద కుటుంబాల్లోని వారు ఎవరైనా అనారోగ్యం బారినపడితే వెంటనే ఫోన్ చేయాలని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కోటవీధికి చెందన గంగిరి కోదండరావు, అంబుసరంగవీధికి చెందిన ఎస్. రాజయ్య అనారోగ్యంతో మంచాన పడ్డారు. వైద్యం చేయించుకునే స్థోమత లేకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. వైద్యం, మందుల ఖర్చులు వారికి భారంగా పరిణమించాయి. వారి దయనీయ పరిస్థితి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రెండు నిరుపేద కుటుంబాలు అండగా నిలిచి ఆదుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఒకరికి రూ. 1.40 లక్షలు, మరొకరికి రూ. 60 వేలు ఎల్‌ఓసిలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ఇంట్లో ఎవరైనా మంచాన పడితే ఆ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

వైద్యం, మందుల ఖర్చులకు ఆందోళన పడతారని విచారం వ్యక్తం చేశారు. ఇంటి పెద్ద మంచాన పడితే పరిస్థితి మరింత దారుణంగా వుంటుందని విచారం వ్యక్తం చేశారు. అటువంటి నిరుపేదలకు టిడిపి ప్రభుత్వం అన్ని సమయాలలో అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అటువంటి వారికి సాయం అందిస్తామన్నారు.

కార్యక్రమంలో వాసుపల్లి దానేష్, తిత్తి సాయిబలరాం. హనీఫ్, బాబ్జీ, చింతకాయల వాసు, గుంపిన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్దినిపై హత్యాచారం..

ముఖంపై పెట్రోలు పోసి తగులబెట్టిన ఆగంతుకులు ...

ఉలిక్కిపడ్డ చోడవరం .. నిందితులపై నిర్బయ చట్టం అమలు చేయాలి

ధర్నాకు దిగిన విద్యార్ది, ప్రజాసంఘాలు





చోడవరం : చోడవరం కోటవీధికి చెందిన మైనర్ బాలికపై మంగళవారం అర్దరాత్రి జరిగిన అత్యాచారం ఆపై పెట్రోలు పోసి తగులబెట్టిన సంఘటనతో పట్టణం ఉలిక్కిపడింది. ఓ వైపు దీపావళి పండుగ జోష్‌తో స్దానికులందరూ ఉండగా, లక్ష్మీపురం రోడ్డులో గల ఫారెస్టు కూపీ సమీపంలో అర్దరాత్రి తరువాత జరిగిన ఈ ఘాతుకాన్ని మొదట పోలీసులు గుర్తుతెలియని బాలికగా గుర్తించారు. ఆ తరువాత స్దానిక కోటవీధికి చెందిన రిక్షా కార్మికుడు పిల్లల ఈశ్వరరావు, లక్ష్మిల రెండవ కుమార్తెగా గుర్తించి పోలీసులు కేసు నమోదు చేసారు. దీనిపై హతురాలి బంధువులు తెలియజేసిన వివరాల ప్రకారం చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ (సి.ఈ.సి) ద్వితీయ సంవత్సరం చదువుతున్న పిల్లల తిరుమల పద్మావతి(17)ని తమ ఇంటికెదురుగా ఉండే తుంపాల రాజేష్ అలియాస్ మోడల్ రాజా హతమార్చినట్లు ఆరోపిస్తున్నారు. స్దానిక కొత్తూరు పెట్రోలు బంకు సమీపంలో కోళ్ల వ్యాపారం చేసుకుంటున్న తుంపాల వెంకటరమణ పెంపుడు కుమారుడు తుంపాల రాజేష్ అలియాస్ మోడల్ రాజా ప్రేమ పేరుతో హతురాలు పద్మావతిని వేధించేవాడన్నారు. గాజువాకలో ఐ.టి.ఐ రెండవ సంవత్సరం చదువుతున్న నిందితుడు తుంపాల రాజా వ్యసనాలకు బానిసై విలాసవంతంగా తిరుగుతూ తల్లితండ్రులపైననే తిరగబడుతుండేవాడన్నారు. తన తండ్రి వెంకటరమణ దుకాణం వద్ద టైర్ల దుకాణంలో పనిచేసే ఓ వ్యక్తిపై సుమారు నెల క్రితం హత్యాయత్నాకి పాల్పడినట్లు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు తెలియజేసారు. ప్రేమ పేరుతో సభ్య సమాజం తలదించుకునేలా చేసిన దుండగుడి దుశ్చర్యలపై విద్యార్ది, మహిళా, ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. నిర్బయ చట్టంతో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. క్రిమినల్ సైకాలజీ గల నిందితుడు తుంపాల రాజేష్ ప్రవర్తన 'సైకో'గా మారిందని, ఇటువంటి ఆకతాయిలు కొందరు అర్దరాత్రి పూట వీధుల్లో తిరుగుతూ బహిర్భూమికి వెళ్లిన మహిళలకు సెల్ ఫోన్లో ఫోటోలు తీసి వార్ని బ్లాక్ మెయిల్ చేస్తూ సంసారాలను నాశనం చేస్తున్నారని స్దానికులు ఆరోపిస్తున్నారు. ఇటువంటి సైకోల నుండి మహిళల్ని కాపాడాల్సిందిగా వారు కోరుతున్నారు. ఈ హత్యాచారం వెనుక ఎంత మంది నిందితులున్నారో వారందర్ని కఠినంగా శిక్షించాల్సిందిగా విద్యార్ది, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మళ్లీ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నారు.

# సమభావనతో సమానత్వం సాకారం

## రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి



ఆంధ్ర విశ్వకళాపరిషత్తుః వ్యక్తుల మధ్య సమభావనను పెంపొందించడం ద్వారా సమాజంలో సమానత్వం సాకారం అవుతుందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి అన్నారు. గురువారం ఉదయం ఏయూ ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ' నెగోషియేటింట్ సోషియో-కల్చరల్ స్పేసెస్ రీ థింకింగ్ డైనమిక్స్ ఆఫ్ జెండర్'ను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళల సమస్యలపై దృష్టిసారించే దిశగా సదస్సును నిర్వహించడం మంచి పరిణామమన్నారు. భారతీయ మహిళలు వేదకాలం నుంచి మంచి గౌరవాన్ని కలిగి ఉన్నారన్నారు. శక్తి రూపిణిగా మహిళను చూడం జరుగుతోందన్నారు. అర్ధనారీశ్వర తత్వం సమానత్వానికి ప్రతీకగా చెప్పవచ్చునన్నారు. మహిళలకు పూర్వవైభవాన్ని తీసుకువచ్చే దిశగా ప్రయత్నం జరగాలన్నారు. ముందుగా మహిళలు తమ సామర్ధ్యాలను, అంతర్గత శక్తిని తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు.

ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రకృతిని స్త్రీ రూపంగా చూడటం భారతీయుల తత్వమన్నారు. ఆర్ధిక వ్యవస్థకు మహిళలే ప్రధానమన్నారు. వేదకాలం నుంచి మహిళలు భారత దేశంలో విభిన్న బాధ్యతలను నిర్వర్తిచడం కనిపిస్తోందన్నారు. సమాజంలో ప్రతీ వ్యక్తికి ఒక బాధ్యత ఉంటుందని, అదే విధంగా స్త్రీ, పురుషులకు సమాన బాధ్యతలు, హక్కులు వర్తిస్తాయన్నారు. పరస్పర ఆధారితం అనేది ప్రకృతిలో ఉందని, వ్యక్తులు సైతం దీనికి అతీతం కాదన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ సాంస్కృతిక మార్పు చోటుచేసుకుంటోందన్నారు. విద్యలో నేడు మహిళల భాగస్వామ్యం పెరగడం మంచి పరిణామమన్నారు. అవకాశాలను సమానంగా అందించడం వలన సమానత్వం సాకారం అవుతుందన్నారు.

ప్రజల ఆలోచనల్లో మార్పు తీసుకురావడం ఎంతో ప్రధానమన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ మాట్లాడుతూ అసమానతలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజానికి అనుగుణంగా ఉండాలన్నారు.మానవ అభివృద్ధి చెందడం, సాంప్రదాయ విధానాలలో మార్పు రావడం ఎంతో అవసరమన్నారు.

కార్యక్రమంలో పెట్రోలియం వర్సిటీ సంచాలకులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, ఆచార్య ఎం.నరేంద్ర, ఆచార్య పెద్దరాజు, డాక్టర్ ఎన్ బెన్ని, ఇందు వి.మెనన్ తదితరులు ప్రసంగించారు. సదస్సు ప్రత్యేక సంచికను అతిథులు ఆవిష్కరించారు.

# ఆరోగ్యమే మహా భాగ్యం దోమ తెరలు తప్పనిసరిగా వాడాలి

- పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి
- రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



కంచరపాలెంః ఆరోగ్యమే మహా భాగ్యమని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆయా ప్రాంతాలలో దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ మరియు గంకల అప్పారావు పేర్కొన్నారు. గురువారం 37వ వార్డు పరిధి ఇందిరానగర్-1 గ్రామంలో గల కమ్యూనిటీ హాల్ నందు గ్రామ దర్శిని (నగర వికాసం ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మురళి మోహన్ సభాధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యం, మనము అందరం ఆరోగ్యంగా ఉండాలి అంటే దోమకాటుబారిన పడకుండా దోమ తెరలు ఉపయోగించాలని, చుట్టు పక్కల కాలువలు, రోడ్లు, మెట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన భాద్యత మనందరికీ ఉందని తెలుసుకోవాలని తెలియజేసారు. చంద్రబాబు నాయుడు 1500 రోజుల పాలనలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే గత ప్రభుత్వంలో దళారులతోనే పనులు అయేవి కానీ చంద్రబాబు నాయుడు హయంలో అడ్డదారులు లేకుండా పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అనంతరం వార్డులో ఉన్న సమస్యలపై విశాఖ ఉత్తర నియోజకవర్గ నోడల్ అధికారి మరియు అడిషనల్ కమిషనేట్ జనరల్ జి.వీ .వీ.ఎస్.ఎన్.మూర్తి దృష్టికి వెళ్లగా తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, జీవీఎంసీ అధికారులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధికి కృషి



నర్సీపట్నంః మున్సిపాలిటీలోని ప్రతీ వార్డుని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 22వ వార్డులో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. వార్డుకు వచ్చిన సన్యాసిపాత్రుడుకు మహిళలు హారతులు ఇచ్చి బట్టులు పెట్టారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలను తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీలోని ప్రతీ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, కౌన్సిలర్ నేరేళ్ల సుగుణ, టీడీపీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# మన్యంలో పెరిగిన చలి తీవ్రత

కొయ్యూరు : గడిచిన రెండు రోజులుగా మన్యంలో చలి తీవ్రత అధికమైంది. అలాగే మంచు విపరీతంగా కురుస్తుంది. దీంతో వృద్దులు, పిల్లలు చలితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులుగా చలి తీవ్రత పెరిగింది. ఉదయం 10 గంటలు దాటే వరకు చలి ఉండటమే కాకుండా చిన్న పాటి తుంపర్ల రూపంలో మంచు విపరీతంగా కురుస్తుంది. పొగ మంచు తరహాలో ఉదయం తొమ్మిది గంటల దాటే వరకు మంచు కురుస్తుండటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.

# 15వ తేది నాటికి పై వంతెన పనులు పూర్తి చేయండి

- పై వంతెన మెయింటెనెన్స్, మరమ్మత్తు పనులు వేగవంతం చేయండి
- 12వ తేదీ నాటికి ఒక లైనును ట్రాఫిక్‌కు వదలండి
- రూ.60 లక్షలతో పనులు - వేమన మందిరం నుండి రైల్వేస్టేషన్ వరకు పనులు
- సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు - జీవిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : వేమన మందిరం నుండి రైల్వేస్టేషన్ వరకు గల పై వంతెన (ఫ్లై ఓవర్) పనులను వేగవంతం చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. గురువారం ఆయన పై వంతెన పనులను పరిశీలించారు. యస్.ఇ వేణుగోపాల్ మెయింటెనెన్స్, మరమ్మత్తు పనులను రూ.60 లక్షలతో చేపట్టినట్లు వివరించారు. నవంబరు 12వ తేదినాటికి ఒకలైనును ట్రాఫిక్‌కు వదలాలని, 15వ తేదినాటికి పై వంతెన పనులు పూర్తి చేసి ట్రాఫిక్‌కు వదలాలని కోరారు. ఇ.ఇ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరువు జిల్లాగా ప్రకటించాలి

యలమంచిలి రూరల్ : విశాఖ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని స్థానిక న్యాయవాది, రైతు సేవాసంఘం(దిమిలి) కార్యదర్శి డి.రామ్మోహనరావు డిమాండ్ చేశారు. జిల్లాలో వ్యవసాయ పనులు ప్రారంభించిన నాటి నుంచి పూర్తిస్థాయిలో వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా యలమంచిలి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇటీవల విశాఖలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో విశాఖను కరువు జిల్లాగా ప్రకటించాలని ప్రజాప్రతినిధులంతా ఏకగ్రీవ తీర్మానించారని గుర్తు చేశారు. యలమంచిలి పెంజెరువు, కొండకర్ల ఆవలు రైతులను ఆదుకునేవమని, ప్రస్తుతం వాటిలో నీరు లేదన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం పంపించినట్లు తెలిపారు.

# గౌరవ వేతనాలు లేక ఇబ్బందుల్లో విద్యాశాఖ సిఆర్పీలు

గొలుగొండ : శాఖలో క్లస్టర్ సీఆర్పీలుగా పని చేస్తున్న సిబ్బందికి నాలుగు నెలలుగా గౌరవ వేతనం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వశిక్షాభియాన్ నుండి పది మంది సిబ్బంది పని చేస్తున్నారు. అయితే నాలుగు నెలల పాటు గౌరవ వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులతో విధులు నిర్వహిస్తున్నామని వాపోయారు. త్వరితగతిన గౌరవ వేతనాలు మంజూరుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# విజయభాను

సంపాదకీయం

## కాలుష్యం కాటు

కాలుష్యం కాటుకు దీపావళి కాంతులు చిన్నబోతున్నాయి. ఉత్తరభారతంలోని ప్రధాన నగరాలతో పాటు దేశ రాజధాని ఢిల్లీ ప్రమాదకరస్థాయిలో కాలుష్యం బారిన పడటంతో కట్టడి చేసే చర్యలు చేపట్టాల్సి వచ్చింది. ఢిల్లీలో ధ్వని, వాయు కాలుష్య తీవ్రతను తగ్గించేందుకు దీపావళి పర్వదినాన రెండు గంటలు మాత్రమే పటాకులు కాల్చాలని కోర్టు ఆదేశించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏటా చలికాలం మొదలవగానే ఉత్తరభారతంతో పాటు ఢిల్లీ కూడా తీవ్ర వాయు కాలుష్యంతో సతమత మవుతున్నది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) అధ్యయనం ప్రకారం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకరస్థాయిలో ఉంటున్నది. దీనికితోడు దీపావళి పర్వదినాన ప్రజలు కాల్చే పటాకులతో మరింత పొగ ఉత్పన్నమవటంతో పాటు, ధ్వని కాలుష్యం కూడా తోడవు తుంది. ఆధునికాభివృద్ధితో పాటు, మారిన జీవనసరళి కాలుష్యాని కి ప్రధాన కారణమని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. దశాబ్ద కాలంగా ప్రపంచదేశాలన్నీ వాయు కాలుష్య ప్రమాదంలో మునిగిపోయాయి. ఈ క్రమంలో ఆధునికాభివృద్ధికి కేంద్రాలుగా చెప్పుకునే నగరాలన్నీ కాలుష్య కాసారాలుగా మారిపోయాయి. నగరాల్లో జనం పీలుస్తున్నది గాలినికాదు, దుమ్మూ ధూళిని. సీపీసీబీ నిర్దేశిత పరిమితుల ప్రకారం వార్షిక సగటు క్యూబిక్ మీటర్ గాలిలో 40మైక్రో గ్రాములకు పీఎం 2.5 మించకూడ దు. అది దాటితే ఆ ప్రాంతం కాలుష్యం కోరల్లో చిక్కినట్లుగా భావిస్తారు. ఈ లెక్కన ప్రపంచం లో 15 అత్యంత కాలుష్యనగరాల్లో 14 మన దేశంలోనే ఉన్నాయి. అలాగే దేశవ్యాప్తంగా 79 ప్రధాన నగరాలు ఉంటే, అందులోని 31 నగరాల్లో అతి ప్రమాదకరస్థాయిలో వాయు కాలు ష్యం ఉన్నది. అంటే చాలానగరాల్లో 40 మైక్రోగ్రాముల కంటే ఎక్కువ కాలుష్యం ఉన్నదని అర్థమవుతున్నది. వాయు కాలుష్య మోతాదు ను అందరికీ అర్థమయ్యే తీరుగా బర్కిలీ ఎర్త్ అనే స్వచ్ఛంద సంస్థ శాస్త్రవేత్తలు చెప్పిన వివరణ భీతిగొల్పేదిగా ఉన్నది.

వాయు కాలుష్యం 22 మైక్రోగ్రాములు ఉంటే ఆ గాలి పీల్చిన వారు ఒక సిగరేట్ తాగటంతో సమానం. ఈ లెక్కన ఢిల్లీలో వాయు కాలుష్యం 547 మైక్రోగ్రామ్స్‌కు చేరుకున్నది. అంటే అక్కడి ప్రజలు రోజుకు 25 సిటరెట్లు తాగటంతో సమానంగా ప్రమాదంలో పడుతున్నారన్న మాట. ఇలాంటి పరిస్థితుల్లోంచే లక్షలాది మందికి శ్వాసకోశ సంబంధ వ్యాధులతో పాటు రక్తపోటు, గుండె జబ్బులు, చర్మసంబంధ వ్యాధులు ఎక్కువవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వాయు కాలుష్యంతో 70 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. ఈ మధ్యే చేసిన ఒక అధ్యయనం ప్రకారం ఐదేండ్లలోపు పిల్లలు శ్వాసకోశ సంబంధ వ్యాధులతో దేశంలో ఏటా పది లక్షల మంది చనిపోతున్నా రంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇవ్వాళ మానవాళి మొత్తం ప్రాణాంతక విషవాయు చాంబర్‌లో విలవిల్లాడుతున్నదనే గ్రహింపు అవసరం. భారత ఉపఖండంలో రుతుపవనాలు వెనక్కి తగ్గి మైదానాలపై గాలివేగం మందగిస్తుంది. ఫలితంగా చలికాలం గాలి స్తంభించిపోతున్నది. ఈ క్రమంలో కాలుష్యం నేలకు దగ్గరగా చేరుతున్నది. దీంతోనే ఉత్తరభారత మంతా ఏటా శీతాకాలం రాగానే వాయు కాలుష్యం కమ్మేస్తున్నది. దీనికితోడు ఢిల్లీకి సమీపంలో ఉన్న హర్యానా, పంజాబ్, ఉత్తరాంచల్ తదితర రాష్ట్రాల్లో పంటలు కోసిన తర్వాత పొలాల్లోమిగిలిన దంటులను తగుల బెడుతరు. దీంతో విపరీతమైన పొగ గాలిలో చేరుతున్నది. ఇలాంటి కాలుష్య కారక చర్యలను కట్టడి చేయాల్సిన అవసరం ఉన్నది. తమ రాష్ట్రంలో దంటులను తగులబెట్టడం వల్ల ఢిల్లీలో కాలుష్యం వస్తున్నదని అనడం హాస్యాస్పదమని, మరి తమ దగ్గర ఎందుకు రావడం లేదని పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు కూడా గమనార్హమైనవే.ఢిల్లీలో కాలుష్యం పెరుగడానికి ఇతర రాష్ట్రమే కారణమని నిందించడానికి బదులు అక్కడ పరిశ్రమలు ఇతర కాలుష్యకారకాలపై దృష్టి సారించడం మంచిది. కాలుష్యం ఏటా ఎదురవుతున్న సమస్యే అయినా శాశ్వత నివారణ చర్యలు చేపట్టకుండా సరి-బేసి సంఖ్యల వాహనాలకు అనుమతి, దీపావళి పటాకులు కాల్చటంలో నియంత్రణ లాంటి తాత్కాలిక చర్యలతోనే సరిపెట్టడం పాలకులకు ఆనవాయితీగా మారింది. ఇప్పటికైనా వాయు కాలుష్య నివారణకు దీర్ఘకాలిక వ్యూహంతో కార్యాచరణను చేపట్టాలి. తద్వారా ప్రాణికోటిని ప్రాణహాని నుంచి కాపాడాలి. ప్రమాదపుటంచున ప్రపంచం ఉన్నదని గ్రహించిన తర్వాత దేశాలన్నీ కాలుష్య నివారణా చర్యలు చేపట్టాయి. యూరప్ సహా అభివృద్ధి చెందిన దేశాలన్నీ మంచి ఫలితాలు సాధించాయి. చైనా అయితే ఏకంగా 2013 నుంచి పంచవర్ష ప్రణాళికతో ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రధాన పారిశ్రామిక నగరాలన్నింటా వాయు కాలుష్యా న్ని గణనీయంగా తగ్గించింది.



ఉచిత నేత్ర వైద్య శిబిరం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మన ఎం.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 38 వ వార్డు మురళి నగర్ ఈస్ట్, అయ్యప్ప నగర్ ఏరియాలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యకరమానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు 38 వ వార్డు అధ్యక్షుడు బొడ్డు ఎర్రు నాయుడు ఆళ్ల శివ గణేష్, శబ్బవరపు. శ్రీను,ఎస్..నాయుడు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



31వ వార్డు లో శ్రీ శ్రీ శ్రీ క్షేమ కాళీమాత పూజా మహోత్సవములో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు మరియు 31 వార్డు అధ్యక్షులు షేఖ్ జుబేర్, అక్బర్, నాగమణి, తదితరాలు పాల్గొన్నారు.

## సేవాతత్పరతతో సమాజ వికాసం: ఎమ్మెల్సీ కోలగట్ల



విజయనగరం: సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసినాడు సమాజం అన్ని విధాల బాగుంటుందని శాసనన మండలి సభ్యులు , వైయస్సార్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరబభ్రస్వామి అన్నారు. గురవారం స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో కార్తిక మాసం ప్రారంభగా అయ్యప్పస్వామి దీక్షాధారులకు 41 రోజులు అన్నప్రసాద వితరణ చేపట్టగా ఆ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని దానిని చేపట్టిన వారికి అంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం 2007 వ సంవత్సరం నుంచి కొనసాగుతున్నాదని దాతల ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీవిద్యా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ యనమంద్ర వేణుగోపాల శాస్త్రి, అన్న ప్రసాద వితరణ దాత కంది మురళీనాయుడు, ఆలయ నిరవహకులు పెంటపాటి విజయరామయ్య, పెంటపాటి కామరాజు, వైయస్సాఆర్ పార్టీ నాయకులు జాకీర్, ఆడారి నగేష్, బాలబ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు 30 నాటికి పూర్తి కావాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి సిసోడియా



విజయనగరం : నూతన ఓటర్ల నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఈ నెల 30వ తేదీ నాటికి పూర్తికావాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ఆర్.సి. సిసోడియా అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కార్యక్రమంలో ఆయన మమాట్లాడారు. అర్హులందరికీ ఓటుహక్కు కల్పించాలని ఆదేశించారు. ఓటర్ల మార్పులు, చేర్పులు, తప్పులు దిద్దుట అన్ని పూర్తిచేసి స్వచ్ఛ జాబితాను తయారు చేయా లన్నారు. 2013-14లో కొనుగోలు చేసిన ఐవియమ్‌లలో అల్యూమినియమ్ కవర్ ఉందని, దాని స్థానంలో స్టీల్ కవర్ అమర్చులకు హైదరాబాద్‌లో ఉన్న ఐసిఐఎల్ కంపెనీకి, బెంగుళూరులో బెల్ కంపెనీకి పంపించేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

ఈ కాన్ఫరెన్స్‌లో ఇన్‌ఛార్జి కలక్టర్ కె.వెంకటరమణారెడ్డి, డి.ఆర్.ఓ జె.వెంకటరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు గణపతి రావు, ఆర్‌డిఓ జె.వి.మురళీ, బి.సుదర్శనదొర ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

### బధిరులకు క్రీడా పరికరాలు పంపిణీ

విజయనగరం: స్థానిక పూల్‌బాగ్‌లోని ప్రభుత్వ బధిరుల పాఠశాలలో బధిరులకు క్రికెట్, షటిల్, త్రోబాల్, స్కిప్పింగ్, వాలీబాల్, క్రీడాపరికరాలను వైయస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ యువసేన ప్రతి నిధులు పంపిణీ చేశారు. బధిరులు కూడా అన్నింటా ముందు ఉండాలన్న పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరబభ్రస్వామి స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమర వెంకట అయ్యప్ప, గనగళ్ళ రాము, జి.రవికుమార్, కె.గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హరేకృష్ణ సంకీర్తనలతో కన్నులవిందుగా గోపూజ మరియు గోవర్ధనపూజ

### ముఖ్య అతిధులు మంత్రి గంటాశ్రీనివాసరావు అదితి గజపతి, కె రామచంద్రమోహన్



సింహాచలం : శ్రీ సింహాచలం దేవస్థానం కృష్ణాపురం గోశాలలో గోవర్ధనపూజ ఘనంగా జరిగింది. మంత్రి గంటాశ్రీనివాసరావు ముఖ్య అతిధిగా కేంద్రమాజీమంత్రి అశోక్ గజపతి కుమార్తె అధితి గజపతి మరియు సింహాచలం దేవస్థానం ఈఓకె . రామచంద్రమోహన్ అతిధులుగా హాజరై గోపూజ మరియు గోవర్ధనపూజను ప్రారంభించారు పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం కృష్ణునికి పూజలు ఘనంగా నిర్వహించారు. గోవర్ధన పూజా విశేషాన్ని అర్చకస్వాములు ఈవిధంగా వివరిస్తూ కార్టీక శుక్ల పాడ్యమి, అంటే దీపావళి మరునాడు గోవర్ధనపూజ ఆనాడు శ్రీకృష్ణుని పూజించి, అందరూ తమ తమ ఇళ్లలో చేసి తీసుకువచ్చిన పదార్థాలని ఒక రాశిగా పోసి, బాలకృష్ణునికి నివేదన చేసి సమంగా పంచుకుని తింటారు. ఇది ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన సందర్భాన్ని గుర్తు చేసుకుని పండుగ జరుపుకోవడం ఆనవాయితీ. గోవర్ధనగిరి పూజసందర్భంగా హరేకృష్ణమూవ్మెంట్, విశాఖపట్నం వారిచే శాఖాహారములతో తయారుచేయబడిన 100 కేజీలు కేక్, 200 రకాల తీపి మరియు వివిధ రుచికరమైన వంటకాలు అనగా రాగిలడ్డు, రాగిజంతికలు, కాజా, మైసూర్పాక్, గులాబీ రేకులు, జంతికలు, అటుకులు, అరిసెలు, రవ్వలడ్డు, చేగోడీలు, కొబ్బరిలడ్డులు, సంపంగిరేకులు, పంచదారఅరిసెలు, కోవా, నువ్వు లుండలు, ఎండినపండ్లు, లెమన్ వాటర్ , పాలు మరియు పెరుగుతో గోవర్ధనగిరిపర్వతాన్ని తయారుచేసి పూజలు నిర్వహించటం జరిగింది. పూజల అనంతరం దీనిని భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టటం జరిగింది. ఈగోవర్ధనగిరి నమూనా చుట్టూ పరిక్రమ నిర్వహించండం ద్వారా గోవర్ధనగిరి పర్వతం చుట్టూ పరిక్రమ చేసినటు వంటి పుణ్యఫలంలభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈసందర్భంగా గోమాతకు పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుడు సుమారుగా ఏడు సంవత్సరాల బాలుడుగా ఉన్నప్పుడు గోకులంలోని వారందరూ నందుని చేరి ఇంద్రయాగం చేయవలసిన సమయం ఆసన్నమయిందని గుర్తు చేస్తారు. లోకాచారమా? చేయవలసిన అవసరం ఏమి?'' అని ప్రశ్నిస్తాడు. ఇంద్రుడు మేఘాలకి అధిపతి అతడు సంతసించినట్లయితేనే వర్షాలు పడి, పంటలు పండుతాయి, గడ్డి పెరిగి పశుసంపద వృద్ధి చెందుతుంది, అప్పుడే మనుషులకు ఆహారం ఉంటుంది. దేవతలను యజ్ఞయాగాదులతో తృప్తి చెందించటానికి వీలవుతుంది'' అని నందుడు చెపుతాడు. దానికి కృష్ణుడు కర్మాచరణం వలన మాత్రమే మానవుడు పుట్టటం, పెరగటం అన్నీ జరుగుతున్నాయి. బ్రాహ్మణులనే కాక అందరినీ ఆహారంతో సంతృప్తి పరచమానటం, కుక్కలు మొదలియన్ జంతువులకి కూడా రుచికరమైన పిండివంటలు పెట్టమనటం, అందరు తెచ్చిన ఆహారం రాసి పోసి సమంగా తినటం సర్వప్రాణి సమత్వాన్ని అభ్యాసం చేయటమే ఈ గోవర్ధన పూజ విశేషం అని అర్చక స్వాములు తెలిపారు. కార్యక్రమంలో హరేకృష్ణ మూమెంట్, నిస్కాంచన దాస, మాన్సాస్ ట్రస్టీ అతిధి, ఆలయ అధికార సిబ్బంది, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



అచ్యుతాపురం శాఖ హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు గురువారం మండలంలోని వెదురువాడ గ్రామంలో హెరిటెజ్ పాడిరైతులు 32 మందికి దాణా గిన్నెలను పంపిణి చేశారు .

## 12న మెగా గ్రౌండింగ్‌మేళా

### ఆర్డీవో విశ్వేశ్వరరావు

నర్సీపట్నం : ఈ నెల 12వ తేదీన నర్సీపట్నం డివిజన్ స్థాయి మెగా గ్రౌండింగ్ మేళా నిర్వహించనున్నట్లు ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు తెలిపారు. 12వ తేదీ సోమవారం స్థానిక ఆంధ్రప్రదేశ్ ఆశ్రమపాఠశాల(ఏపిఆర్‌ఎస్)లో నిర్వహించే ఈ మేళాకు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిధిగాపాల్గంటారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ కాపు తదితర కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగులకు మంజూరు చేయబడిన వివిధ పథకాలకు సంబంధించిన ఆస్తులను, పరికరాలను అందించడం జరుగుతుందన్నారు. డివిజన్‌లోని 10 మండలాలకు సంబంధించి గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న అన్ని యూనిట్లను గ్రౌండింగ్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు ఆదరణ పథకం ద్వారా వివిధ కుల వృత్తుల వారికి పరికరాలను మంజూరు చేయడం, అందించడం జరుగుతుందని వెల్లడించారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా మంజూరు కాబడిన నర్సీపట్నం డివిజన్‌లోని అధికారులు అందరూ ఈ మెగా గ్రౌండింగ్ మేళాలో పాల్గొనాల్సిందిగా కోరారు.

## 2019 ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తా

- రాష్ట్ర ప్రయోజనాల కోసమే కాంగ్రెస్‌తో దోస్తి
- నిర్మాణం లేని పార్టీలు అధికారంలో రాలేవు
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం

రాజమహేంద్రవరం : 2019 ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తానని, తెలుగుదేశం పార్టీ ఎక్కడ నుంచి పోటీ చేయమంటే అక్కడ నుంచి పోటీ చేసి విజయసాధిస్తానని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ అన్నారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక ఏదా ఆంధ్రుల హక్కు అని పోరాటాలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో ఏదా ఇస్తానని చెప్పిన పార్టీకే మద్దతు ఇస్తానని చెప్పాడని, నాలుగున్నరేళ్లపాటు నమ్మించి మోసం చేసిన బిజెపితో ఏవిధంగా అంటకాగుతున్నారని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక ఏదాను ఇస్తానని స్పష్టమైన హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, అందుకే నాలుగున్నరేళ్లు నమ్మించి మోసం చేసిన బిజెపికి దేశవ్యాప్తంగా తగిన గుణపాఠం చెప్పేందుకే కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మద్దతు ప్రకటించారని తెలిపారు. రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా చెప్పుకుంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేవలం తనపై ఉన్న కేసులకు భయపడే ఆ పార్టీని ప్రశ్నించకుండా పాదయాత్ర పేరుతో ఊరూరు తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పాదయాత్ర ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం



కాదని, కేవలం కేసుల నుంచి బయటపడేందుకు మాత్రమేనని పేర్కొన్నారు. కొత్తగా సానుభూతి కోసం కోడి కత్తి డ్రామాను ఆడుతున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుతున్న కోడికత్తి డ్రామాలో ఒక ఎస్సీ యువకుడి జీవితాన్ని బలి చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని, తెలుగు ప్రజల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. తెలుగు ప్రజలపై కక్షకట్టిన బిజెపి రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు. వైకాపా, జనసేన పార్టీ నాయకులు ఇద్దరూ కేంద్రంతో కుమ్మక్కు అయ్యి రాష్ట్రంలో రాజకీయాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కుల, మతాలను రెచ్చగొట్టేందుకు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి అవసరమైన నిధులన్నీ ఇచ్చామని కేంద్రం నోటిపై చేయడాన్ని కారెం కొట్టి పారేశారు. విభజన హామీలు వేరని, కేంద్రం ఇచ్చిన నిధులు వేరని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విభజన హామీల్లో ఏమి అమలు చేశారనే దానిపై బహిరంగ చర్చకు బిజెపి నాయకులు రావాలని ఆయన సవాల్ చేశారు. కళ్లబొల్లి కబుర్లతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేందుకు బిజెపి నాయకులు ప్రయత్నిస్తున్నారని, బిజెపి నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఒక సామాజికవర్గాన్ని వెనుకపెట్టుకున్న వ్యక్తి అధికారంలోకి ఎలా రాగల్గుతారని, పవన్ పార్టీ వల్ల ప్రజలకే నష్టమని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పవన్, జగన్లు బిజెపి డైరెక్షన్‌లో నడుస్తున్నారని పేర్కొన్నారు. సినీ గ్లామర్‌తో పవన్, తండ్రిపై ఉన్న సానుభూతిని జగన్ ప్రజల్లోకి వెళ్తున్నారని అన్నారు. పార్టీ నిర్మాణం లేని పార్టీలు అధికారంలోకి రాలేవని, పవన్, జగన్‌లకు పార్టీ నిర్మాణం లేదని, ఎక్కడైనా ఆయా పార్టీలకు గ్రామ కమిటీలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బొచ్చా వెంకటరమణ, కో-ఆప్షన్ సభ్యురాలు కప్పల వెలుగు కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## చింతవానిపాలెం బాలరేవుల రోడ్డు శంకుస్థాపన



**రోడ్డు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం**

కొయ్యూరు : మండలంలో బూదరాళ్ల పంచాయతీ పరిధి గ్రామమైన బాలరేవుల గ్రామానికి ఎన్నో ఏళ్ల కష్టాలు తీరనున్నాయని ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ అన్నారు. గురువారం చింతవానిపాలెం నుండి బాలరేవుల గ్రామానికి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మండల కేంద్రంకు రావాలన్నా పండించిన పంటలను తేవాలన్న చాలా ఇబ్బందులు పడేవారన్నారు. ఈ రోడ్డు వేయడం వల్ల చాలా ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో మంప ఎస్సై శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుమర్ల సూరిబాబు, ఎంపిటిసితో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి సుమారు 300 మంది పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను Minimum 7 days క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2560004

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
**Sabbavaram, Visakhapatnam (Dt.) 531035**
**Contract: 83090 08289**

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter (Any group) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.)**
**2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )**
**2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.**
**Sabbavaram, Visakhapatnam (Dt). 531035**
**Contact: 9441426955, 7396221464**

## పట్టణాభివృద్ధిలో పట్టణ ప్రణాళిక విభాగం పాత్ర కీలకం



విజయనగరం : పట్టణాభివృద్ధిలో పట్టణ ప్రణాళిక విభాగం పాత్ర కీలకమైందని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. గురువారం సాయంత్రం పురపాలక సమావేశ మందిరంలో ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవాన్ని నిర్వహిం చారు. అనంతరం అంబటిసత్రం రోడ్ల విస్తరణకు సహకరించిన భవన యజమానికి నష్టపరిహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ రోడ్ల విస్తరణతో పాటు మాస్టర్‌ప్లాన్ రూపకల్పనలో పట్టణ ప్రణాళిక అధికారుల పాత్ర అభినంద నీయమన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు నీతినిజాయితీలతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. పట్టణంలో బిల్డింగ్ ప్లాన్‌కు సంబంధించి నిస్వార్ధంగా పని చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్ మాట్లా డుతూ అర్బనైజేషన్‌తోనే అభివృద్ధి సాధ్య మన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా టౌన్‌ప్లానింగ్ అధికారులు పనిచేయాలని సూచించారు. రోడ్ల విస్తరణ వేగ వంతంగా జరగడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రెహ్మాన్, డిటిసిపి సత్య నారాయణ, పలువురు లైసెన్స్‌డ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో తూర్పు కాపుల సమస్యలు పరిష్కరించాలి

కొయ్యూరు : మండలంలో జిల్లా పరిషత్ అతిధి గృహలో తూర్పు కాపు కులస్థుల సంఘం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గన్న జిల్లా అధ్యక్షులు ఎబి.రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని మారినా ఏజెన్సీలోని తూర్పు కాపులకు న్యాయం జరగడం లేదన్నారు.

కాపు కులస్తులను తూర్పు కాపులుగా గుర్తించాలన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

# భీమిలిలో గ్రామదర్శిని



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 27వవార్డు సంగివలస ఎం.ఇ స్కూల్ లో జోనల్ కమి షనర్ పి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ దర్శిని కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు కోసం గ్రామ దర్శిని కార్యక్రమం జరుగుతున్నట్లు చెప్పారు. అంతే కాకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ తెలిపారు. ముఖ్య అతిధి భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా.నూకరాజు మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి సామాజిక భవనాలు, సీసి రోడ్లు, కాలువలు వేసారని అలాగే 27వవార్డులో ఇప్పటికే కోటి 84లక్షల 93వేల రూపాయలు తో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. హౌసింగ్ సంబంధించి 100 మంజూరయ్యారనీ ఆందులో సగానికి పైగా గృహప్రవేశాలు జరిగాయని అన్నారు. ఏ ప్రభుత్వం ఇవ్వలేని విధంగా టీడీపీ ప్రభుత్వం పేదవారికి సొంత ఇల్లు ఉండాలని 2లక్షల 50వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుందని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పుకోవాలని అన్నారు. ఇవియే కాకుండా టీడీపీ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు జరిగినట్లు తెలిపారు. అంతకు ముందు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సుధాకర్,టిపిఆర్ఓ శ్రీనివాస్,సిఒ రమణ, టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు,,కోనాడ పోతురాజు, నారాయణరావు, కనకరాజు, గూడపు రాజు,,ఊళ్ళ దుర్గారావు, జన్మభూమి కమిటీ సభ్యులు,సంకల్పమిత్ర అనిత తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం ప్రారంభం



భీమునిపట్నం : స్థానిక వీరాంజనేయ అయ్యప్పస్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో తొమ్మిదవ సంవత్సరం భక్తుల సహాయ సహకారాలతో అయ్యప్ప స్వామి వారి అన్నప్రసాదం ఈ నెల 8 వ తారీఖు శుక్రవారం నుండి డిసెంబర్ 22 వరకూ నలబై ఐదు రోజులు పాటు నిర్వహిస్తామని వీరాంజనేయ అయ్యప్పస్వామి సేవా సంఘం నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు శుక్రవారం అన్నసమారాదన కార్యక్రమం ను భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ చిక్కాల విజయబాబు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బి.బాల సుబ్రహ్మణ్యం, భీమిలి డివిజన్ టిడిపి అద్యక్షులు గంటా నూకరాజు, పి.యోగి, ఎం.సంజీవ్,జి సన్యాసిరావు, కాసరపు. నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే భీమిలి మండలం లక్ష్మిపురం అయ్యప్ప స్వామి ఆల యములో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమమును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.యల్.డి.ఏ చైర్మన్ గాడు వెంకటప్పుడు, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, గాడు తాతినాయుడు గుడాల యల్లయ్య మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి గ్రామానికి రెండు వాటర్ ట్యాంకులు కావాలి

సబ్బవరం: మండలంలోని వెల్దుర్తి గ్రామంలో గురువారం గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి కె.శాస్త్రి, మండల అధికారులు ఎంపిటీసీ తుంపాల అప్పారావు పాల్గొన్నారు. ముందుగా ప్రత్యేక అధికారి శాస్త్రి మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ ప్రజలను తెలపమన్నారు.

ఎంపీటీసీ తుంపాల అప్పారావు మాట్లాడుతూ వెల్దుర్తి గ్రామ పంచాయితీకి 2 వాటర్ ట్యాంక్‌లు కావాలని అధికారులకు తెలిపారు. గ్రామంలో ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని అధికారులు పరిశీలిం చారు. అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్డీ కె.సూర్యనారాయణ, ఎంపీటీసీ తుంపాల అప్పారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామదర్శిని కార్యక్రమంలో మాట్లాడుతున్న కె.శాస్త్రి

## బోట్లు మునిగిపోయి... దయనీయ స్థితిలో వున్న ముగ్గురు మత్స్యకారులకు రూ.19వేలు ఆర్థికసాయం అందించిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: బోట్లు మునిగిపోయి దయనీయస్థితిలో వున్న ముగ్గురు మత్స్యకారులకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అండగా నిలిచారు. చిన్న బోట్లు యజమానులతో కలిసి రూ.19వేలు ఆర్థికసాయం అందించడమే కాకుండా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. మత్స్యకారుల దయనీయ పరిస్థితి గురించి సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి చేపలవేల సాగించే గరికిన రామయ్యమ్మకు చెందిన మరబోటు ఇటీవల సంద్రంలో మునిగిపోయింది.

దీంతో ఆ కుటుంబం పరిస్థితి దయ నీయంగా మారింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వారికి అండగా నిలిచారు. ఆందోళన చెందవద్దని భరోసా ఇస్తూ చిన్నబోట్ల యజమానులతో కలిసి తక్షణ సాయంగా రూ.15వేలు ఆర్థిక సాయం అందించారు. కష్టాల్లో వున్న పేద మత్స్యకారులకు అన్నలా అండగా వుంటా మని ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కోస్టల్ మర పడవల సంఘం అధ్యక్షుడు బర్రి కొండబాబు, మున్నం బాలాజీ, గనగళ్ల రామరాజు, బెహరా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థకు నిర్దేశించిన పనులను పెండింగ్ లేకుండా చూడాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన



విశాఖపట్నం: గ్రంథాలయ సంస్థకు సంబంధించి నిర్దేశించిన పనులను పెండింగ్ లేకుండా చూడాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జెసి ఛాంబరులో నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి సమీక్షించారు. గ్రంథాలయ భవనాలకు సంబంధించి మరమ్మతులు, కావల్సిన మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. చోడవరం గ్రంథాలయ మరమ్మతుల కొరకు రూ.7.50 లక్షలు, మాకవర పాలెంలో రూ.లక్ష, డుంబ్రిగూడలో కాంపౌండ్‌వాల్, టాయిలెట్‌లు, బోరువెల్, విద్యుత్ తదితరాలకు రూ.16.5 లక్షలు, జిల్లాలో గల అన్ని గ్రంథాలయాలకు ఫర్నీచర్ కొనుగోలు నిమిత్తం రూ.30లక్షలు, బయోమెట్రిక్ డెవిసెస్, కంప్యూటర్లు తదితరాలపై రూ.40లక్షలు వీటికి సంబంధించి టెండర్లు పిలవడానికి జెసి ఆమోదం తెలిపారు. సెస్ నిమిత్తం జివియంసి కమిషనర్, డిపిఓకు బకాయిలపై లేఖలు రాయాల్సిందిగా తీర్మానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.ఉదయకుమార్, జిల్లా ఆడిట్ అధికారి, డిప్యూటీ డిఇఓ, పంచాయితీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి టీచర్లకు వృత్యాంతర శిక్షణ

విజయనగరం: ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా కార్యక్రమాలను ఈ నెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్ల విద్యాశాఖాధికారి జి.నాగమణి తెలిపారు. బొబ్బిలి డివిజన్‌లో సంస్థానం హైస్కూల్‌లో హెడ్‌మాష్టార్లుకు, హిందీ టీచర్లకు, ఆర్.సి.ఎం స్కూల్లో తెలుగు, ఇంగ్లీషు టీచర్లుకు, విజయనగరం డివిజన్‌లో సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో హెడ్‌మాష్టార్లుకు, హిందీ టీచర్లకు, సెయింట్ ఆంథోనీ స్కూల్‌లో తెలుగు, ఇంగ్లీషు టీచర్లుకు, శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షణకు హాజరుకావలసిన వారి జాబితాను విడుదల చేశామని తెలిపారు. అకాడమి అంశాలు, పరిపాలనా అంశాలు, ఆర్థిక, పాఠశాల అభివృద్ధి అంశాలు, హక్కు చట్టం, కెరీర్ గైడెన్స్, సామర్ధ్యాలు, పద్ధతులు, నిరంతర సమగ్ర మూల్యాంకనం, బోధనలో సాంకేతిక, విద్యాభ్యాస ఫలితాలుడిస్ కోర్స్ తదితర అంశాలుంటాయని పేర్కొన్నారు. 8,9,10 పాఠ్యపుస్తకాలతో హాజరు కావాలని తెలియజేశారు. మొదటి విడత లాంగ్వేజ్ సబ్జెక్టులు, ప్రధానోపాధ్యాయులకు 600 మందికి, నాన్ రెసిడెషియల్ పద్ధతిలో ఉంటుందని పేర్కొన్నారు.

## పరిశుద్ధ గ్రంథ తెలుగు అనువాద ద్విశత ఉత్సవాలు

విశాఖపట్నం : పరిశుద్ధ గ్రంథ తెలుగు అనువాద ద్విశత ఉత్సవాలు ఈనెల 10న వుడా చిల్డ్రన్ అరెనా, 11న గురజాడ కళాక్షేత్రం వేదికలుగా నిర్వహిస్తున్నామని తెలుగు బైబిల్ ట్రాన్సలేషన్ బిఐ-సెంచురీ సెలెబ్రేషన్ కమిటీ వైస్ ఛైర్మన్ రెవరెండ్ కె.జాన్ విక్రమ్ అన్నారు. గురువారం విశాఖ పాత నగరం లండన్ మిషన్ మెమోరియల్ సిఎస్ఐ చర్చ్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదిమ గ్రీకు భాష నుంచి తెలుగులోకి ఉన్న ప్రాచీన పరిశుద్ధ నూతన నిబంధన గ్రంథం 2018 నాటికి 200 ఏళ్లు పూర్తి కావొచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా నగరంలో ఉన్న క్రైస్తవులందరూ లండన్ మిషన్ చర్చ్ నుంచి జగదాంబ జంక్షన్‌లో ఉన్న సిఎస్ఐ సమాధుల ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో సదానంద మోసెస్, ఎన్.రాజశేఖర్, ఎస్.రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం పట్టణం లెప్పర్సీ కాలనీలో మహాత్ముని విగ్రహ ఆవిష్కరణ

విజయనగరం : జిల్లాలోని పార్వతీపురం పట్టణం శివారులోని లెప్పర్సీ కాలనీలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రాహాన్ని బుధవారం రాత్రి కొంతమంది గుర్తితెలియని దుండగులు ధ్వంసం చేసునట్లుగా పోలీసు అధికారులు జిల్లా ఎస్పీ శ్రీ జి. పాలరాజు గారికి దృష్టికి తీసుకువచ్చారు. దీనిని తీవ్రమైన చర్యగా భావించిన జిల్లా ఎస్పీ ధ్వంసం అయిన మహాత్మా గాంధీ విగ్రహం స్థానంలో వెంటనే వేరే విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కదిలిన పోలీసు యంత్రాంగం ధ్వంసం అయిన విగ్రహం స్థానంలో మహాత్ముని మరో విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. బబ్బిలి ఎఎస్పీ మరియు పార్వతీపురం ఇన్‌చార్జ్ ఎఎస్పీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కుమారి గౌతమీ శాలీ మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహాత్ముని విగ్రహానికి పూలమాలలు, పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విగ్రహ ధ్వంసానికి పాల్పడిన వారిపై చర్యలు తప్పవని, వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం పార్వతీపురం సిఐ రాంబాబు, పార్వతీపురం పట్టణ ఎస్సై యు. మహేష్, పోలీసు సిబ్బంది, స్థానికులు పాల్గోన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**MOP 502/2018**
**Between**
**Boddana Narayanamma and four others ...Petitioners**
**And**
**Dingi Rama Thrinadha Reddy and another ...Respondents**
**NOTICE**
**To**
**2.V.Krishnamma W/o.Appa Rao, aged 45 years, Hindu, BC Colony, Denkada, Vizianagaram-535 006.**
Please take notice that the above matter/case was filed by the petitioners against you. The above Honourable Court ordered notice for your appearance on **06-12-2018 at 10.30 a.m.** before the said court and if you failed to appear, the matter will be heard and decided in your absence.
**CH.Venkateswara Rao,**
**CH.V.S.N.Murthy & CH.Sai Jaishankar**
**Advocates, Chunduru Street, VUDA Layout,**
**Kapuluppada-531 163.**
**Bheemunipatnam Mandal, Visakhapatnam District.**
**Cell:9849331663, 9885182515 & 9866271545.**

## పరవాడలో బేడజంగం కులస్తుల జిల్లా స్థాయి సమావేశము



పరవాడ:మండల కేంద్రమైన పరవాడ పైడిమాంబ అలయ ప్రాంగణంలో బేడజంగం కులస్తుల జిల్లాస్థాయి సమావేశము శనివారము ఏర్పాటు చేస్తారని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ కె.ఎస్. చలం హాజరవుతారని జిల్లా బేడ జంగం సంఘము అధ్యక్ష, కార్యదర్శులు లోకనాధము నూకరాజు, కొరుపోలు గంగాధర్ పేర్కొన్నారు. గురువారము అయన విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ పైడిమాంబ అలయ ప్రాంగణమలో ఈ సమావేశము ఏర్పాటు చేస్తామని ఈ సమావేశములో జిల్లాలో ఉన్న బేడ జంగము కులస్తుల సంక్షేమానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూపం సత్యం ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో గల బేడ జంగం సభ్యులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతము చేయాలని కోరుపోలు గంగాధర్ కోరారు.

## అగ్ని బాధితులకు సాయం



విజయనగరం: మండలంలోని జొన్న వలసలో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 5 పూరిళ్ళు దగ్ధమైయ్యాయి. వెంటనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కెల్ల శ్రీనివాసరావు(మాజీ సర్పంచ్), కంది గణపతి స్పందించి గురువారం ఉదయం ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, 2 వేల రూపాయల వంతున ఆర్థిక సాయం అందించారు.

## నేటి నుండి వుడా స్టేడియంలో నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్



భీమునిపట్నం : భీమిలి ఉత్సవాలలో బాగంగా గురువారం స్థానిక వుడా స్టేడియం లో భీమిలి నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్ కి డ్రా తీసారు ఇందులో భీమిలి ఎ,బి,సి,నుంచి పది జట్లు, నియోజకవర్గం నుండి ఆరు జట్లు మొత్తం 16 జట్టులు పాల్గొన్నాయి. ప్రతీ మ్యాచ్ కి ఒకొక్క జట్టు ఏడు ఓవర్స్ వేస్తారని ఈ టోర్నమెంట్ ఈ మ్యాచ్ లు రెండు రోజులు పాటు నిర్వ హిస్తారని, శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు మొదటి మ్యాచ్ మొదలు అవుతుందని భీమిలి ఉత్సవాల క్రికెట్ ఆర్గనైజింగ్ నిర్వాహకులు గిడుతూరి. శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.లోవరాజు, మైలపల్లి.లక్ష్మణరావు, వెటరన్ క్రికేట్ ఆటగాళ్లు పాడుగు.గణేష్ ,అడిదం.అంజనీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT RAJAM.**
**O.S.63/2018**
**Between:**
**Podilapu Janardhana Rao,**
**S/o.Late Suryanarayana,**
**R/at Akkanna Agraharam Village,**
**Regidi Amadalavalasa Mandal,**
**Srikakulam District. ...Plaintiff**
**And:**
**Podilapu Rama Murthy,**
**S/o.Late Perumali Naidu,**
**R/at D.No.24-27-3, Kotha Veedhi,**
**Old Post Office,**
**Visakhapatnam-530 001. ...Defendant**
**NOTICE**
**To**
**The Defendant : Podilapu Rama Murthy,**
**S/o.Late Perumali Naidu, R/at D.No.24-27-3,**
**Kotha Veedhi, Old Post Office, Visakhapatnam-530 001.**
Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of Amount with subsequent interest and costs and other reliefs. You are hereby summoned to appear in the above court in person or by pleader duly instructed and the matter in O.S.63/2018 stands posted to **22-11-2018 at 10.30 A.M.,** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence exparte as per law.
**J.APPALANAIDU,**
**Advocate,**
**RAJAM,**
**Cell : 9515602155**

# పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు



యానాం: కార్తికమాసం పర్వదినాన్ని పురస్కరించుకొని గౌతమి గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. గురువారం ఉదయం యానాం పరిసర ప్రాంతాల నుండి వేలాదిమంది భనక్తులు తరలివచ్చి గోదావరిలో పుష్కర ఘాట్ , శివంబాత్ వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. అక్కడ నుండి వివిధ దేవాలయాలలో భక్తులు బారులుతీరి పూజలు నిర్వహించారు. పుష్కర్ ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేందుకు సరైన సదుపాయాలు లేకు భక్తులు తీవ్ర ఇక్కట్లకు గురైయ్యారు. ప్రతి యేటా పుష్కరఘాట్ వద్ద స్నానాలు ఆచరించేందుకు ఏర్పాటుచేసిన కోళాయిలు లేకపోవడం గోదావరిలో నీటి మట్టం తగ్గుముఖంతో ఉడటంతో భక్తులు ఒకింత అగ్రహం వ్యక్తంచేశారు. ఈ విషయం తెలుసుకున్న పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు స్నానఘట్టాలను పరిశీలించి అధికారుల తీరుపై అసంతృప్తివ్యక్తంచేశారు. తక్షణం ఏర్పాట్లను త్వరతగతిన పూర్తిచేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసేలాగా దేవస్థాన కమిటీ, ప్రజాపనుల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పవిత్రమైన కార్తికమాసంలో భక్తుల మనోభావాలకు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# కోపరేటివ్ సమస్యలపై చర్చలు

యానాం: కోపరేటివ్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు సమావేశం నిర్వహించి చర్చించారు. స్థానిక మంత్రి మల్లాడి క్యాంపు కార్యాలయంలో కోపరేటివ్ శాఖ ఎండి

శంకర్ సమక్షంలో కోపరేటివ్‌లో నెలకొనిఉన్న అనేక సమస్యలపై ఉద్యోగులతో చర్చించారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వ పరంగా చేపట్టవలసిన అంశాలపైన చర్చించారు. లాభాల బాటలో ఉన్న కోపరేటివ్ శాఖలో ఇటివల ఆర్థిక పరిస్థితులు దిగజారడంపై చర్చించారు. లాబాలబాటలో ప్రయణించేలా తీసుకోవలసిన అంశాలపైన సుమారు 3 గంటలపాటు చర్చించారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చిమొక్కలతో శ్మశానవాటిక



యానాం: 216 జాతీయ రహదారిని ఆనుకొని వున్న భీమ్‌నగర్ శ్మసాన వాటిక పిచ్చిమొక్కలతో ఏపుగా పెరిగిఉండటం గ్రామస్తులకు అగ్రహం కల్గించింది. గురువారం శ్మసానవాటికలో అంత్య క్రియలు నిర్వహించేందుకు వెళ్ళిన గ్రామస్తులకు ఏపుగా పిచ్చిమొక్కలు పెరిగిఉండటం లోపలికివెళ్ళే పరిస్థితిలేకపోవడంతో గ్రామస్తులు మునిసిపల్ అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తంచేశారు. శ్మసానవాటిక చుట్టు ప్రహరీ గోడ నిర్మించినప్పటికీ గేట్లు పెట్టకపోవడం సబ్బందిత కాంట్రాక్టరు పనులు పూర్తిచేయకుండానే బిల్లులు చేసారంటూ గ్రామస్తులు ఆరోపించారు. తక్షణం శ్మసానవాటిక పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలని పిచ్చిమొక్కలు తొలగించాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయంపై పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# రత్నగిరిపై మొబైల్ ఏటీఎమ్ ప్రారంభం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో కార్తీకమాసము మరియు ముఖ్యమైన పర్వ దినములలో భక్తుల సౌకర్యార్థం అన్నవరం దేవస్థానం నందు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కాకినాడ వారి మొబైల్ ఎ.టి.ఎమ్ ను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎమ్.జితేంద్రచే ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ డిజిఎం కృష్ణమూర్తి రాజు, దేవస్థానం సహాయ కమిషనర్ ఈరంకి.జగన్నాధరావు మరియు పిఆర్వో తులా.రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యక కార్పోరేషన్ ఎజడంగా శెట్టిబలిజ మహాసభ

అమలాపురం,: ప్రత్యక కార్పోరేషన్ ఎజడంగా శెట్టిబలిజ మహాసభ నిర్వహిస్తున్నట్ల మహాసభ కన్వినర్ కుడుపూడి సూర్యనారాయణ తెలిపారు. గురువారం స్థానిక గ్రాండ్‌పార్కు హెూటల్‌లో జరిగిన విలేఖర్ల సమావేశం శెట్టిబలిజ నాయకులతో జరిగింది. ఈ సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మెదటి డిమాండ్ ఈ సంవత్సరం నుండే 2వేల కోట్ల రూపాయలతో కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని అన్నారు. రాజ్యాంగబద్ధంగా తమకురావలసిన గుర్తింపు తూర్పు, పశ్చిమ జిల్లాలలో కాపులతో సమానంగా ఉన్న తమకులస్తులకు శాసనసభ, పార్లమెంట్‌లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేసారు. 72సంవత్సరాల నుండి రాజకీయ పార్టిలు శెట్టిబలిజీలకు ద్రోహం చేస్తున్నాయన్నారు. తమ ఓట్లశాతంతో 30 శాసనసభ, 4 పార్లమెంట్ సీట్లపై ప్రభావం ఉంటుందని చెప్పారు. తమకులస్తుకు 10 శాసనసభ, 2 పార్లమెంట్ సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు. ఏ పార్టి తమ డిమాండ్ ఆమోదిస్తాయెూ ఆపార్టిలకు మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు కుడుపూడి చిట్లబ్బాయి. వాసంశెట్టి భూషనరావు, ముషిణి వివేకానందమూర్తి చెల్లిబోయిన శ్రీనివాస్, కుడుపూడి వెంకటేశ్వరావు(బాబు), మట్టపర్తి నాగేంద్ర, సంసాని బుల్లినాని, గుత్తుల శ్రీను, అనసూరి రాధిక, కుడుపూడి త్రినాధ.రాయుడు సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

కార్మిక హక్కులను పరిరక్షించడంలో

# ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

ఎ.ఐ.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల



పిఠాపురం : కార్మిక హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎ.ఐ.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆరోపించారు. గురువారం గొల్లప్రోలు, పిఠాపురం మున్సిపల్ కార్యాలయాల్లో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఈ నెల 22, 23, 24 తేదిలలో జరిగే ఎఐటియుసి రాష్ట్ర మహసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోకల మాట్లాడుతూ ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వం వ్యవహారిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు రూ.18 వేలు వేతనాలు పెంచాలని డిమాండ్ చేసారు. ఇళ్లు లేని కార్మికులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అలాగే గొల్లప్రోలు నగర పంచాయతీ శానిటరీ ఇన్స్‌పెక్టర్ శివలక్ష్మి పట్ల స్థానిక ఎమ్మెల్యే వర్మ అనుచితంగా ప్రవర్తించిన తీరుపై తీవ్ర నిరసన తెలిపారు. ఇటువంటి సమస్యలు పునరావృతం అయితే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఈనెల 22, 23, 24 తేదిలలో కర్నూలులో జరుగు ఎఐటియుసి రాష్ట్ర మహసభలను విజయవంతం చేయాలని, ఈ మహసభలకు కార్మికులు, పార్టీ నాయకులు, అభిమానులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటి యుసి నియోజకవర్గ కార్యదర్శి డి.నారాయణ మూర్తి, పార్టీ ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, సహాయ కార్యదర్శి నందవరపు నాగేశ్వరరావు, బంగారు కన్నయ్య, గూడుపు కుమారి పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్ ఫ్లూ వ్యాధి నుండి రక్షణ కొరకు అవగాహన ర్యాలీ



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సైన్ ఫ్లూ వ్యాధి నుండి రక్షణ కొరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారిణి సుజాత,పంచాయతీ సెక్రటరీ రామ్ శ్రీనివాస్, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్యనారాయణ, రాజాల.చిట్టిబాబు, ఆర్ఐ భాస్కర ప్రసాద్ మరియు ఆరోగ్య కార్యకర్తలు, అంగనవాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో

## 12 నుంచి కార్తీక మాస ఉత్సవాలు

విశాఖపట్నం: డాబాగార్డెన్స్ వద్ద అస్సాం గార్డెన్స్‌లో గల ప్రేమ సమాజం పక్కన టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో ఉమా చంద్రమౌళీశ్వరుని సన్నిధిలో ఈ నెల 12వ తేదీ నుండి నెలరోజులపాటు కార్తీక మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడును. ప్రతిరోజూ స్వామి వారికి అభిషేకములు, ప్రత్యేక పూజలు అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించ బడతాయి. 12వ తేదీ మొదటి సోమవారం, 19వ తేదీ 2వ సోమవారం, 26వ తేదీ 3వ సోమవారం, 3వ తేదీ 4వ సోమవారం అభిషేకములు, ప్రత్యేక పూజలు ఉదయం 5 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు తిరిగి సాయంత్రం 5 గం॥ల నుండి రాత్రి 8గం॥ల వరకు పూజలు నిర్వహించ బడును. వీటితో పాటు ఆకాశ దీపారాధన, ప్రతి సోమవారం మధ్యాహ్నం 12 గం॥లకు నారాయణ సేవ జరుగును. డిసెంబర్ 5వ తేదీన సామూహిక రుద్రాభిషేకము నిర్వహించబడును. పై కార్తీకమాస ఉత్సవాలలో పాల్గొనదలచిన వారు నేరుగా ఆలయ సిబ్బందిని లేదా ఆలయ అర్చకులను సంప్రదించి తమ పేరు గోత్ర నామాలను నమోదు చేసుకోవలెనని ఆలయం కార్యనిర్వాహణాధికారి బండారు ప్రసాదు తెలియజేశారు.

# స్వతంత్రంగా పోటీచేసి

# ప్రజల ఆశీస్సులతో నెగ్గాను - ఎమ్మెల్యే వర్మ



పిఠాపురం : పిఠాపురం నియోజకవర్గంలో తాను ఇండిపెండెంట్‌గా పోటీచేసి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికైయ్యానని ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ అన్నారు. పట్టణంలో టిడిపి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజాప్రతినిధులందరిని బ్రోకర్లుగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును నటుడిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆయన తన భాష మార్చుకుని వాస్తవాలు మాట్లాడాలన్నారు. అప్పటి ప్రజారాజ్యంలో శాసన సభ్యురాలే సెజ్ రైతులపై కేసులు పెట్టించడం జరిగిందన్నారు. ఉప్పాడ మినీ హార్బర్ విషయంలో తాము ఎంతో అభివృద్ధి చేశామన్నారు. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ప్రభావం జిల్లాలో చూపలేకపోయారని, నాకు పేకాట క్లబ్‌లు వున్నాయన్న విషయం ఎవరో చెబితే మాట్లాడ్డం తగదన్నారు. ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు రెడ్డెం భాస్కర్రావు, కొత్తపల్లి మండల టిడిపి అధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పిల్లి చిన్నా, గుడా డైరెక్టర్ పిల్లి రవి, పిఠాపురం, గొల్లప్రోలు జెడ్పీటీసీలు బర్ల అప్పారావు, మడికి ప్రసాద్, సకుమళ్ళ గంగాధర్, రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని హుండీ ఆదాయము 18 రోజులకు రూ.42.81 లక్షలు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు గురువారం నిర్వహించారు. గడచిన18 రోజులుకుగాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.42,81,219/-( నలభై రెండు లక్షల, ఎనభై ఒక్క వేల,రెండు వందల పంతొన్మిది రూపాయలు) బంగారం 29.500, వెండి 279.500 గ్రాములు, యుఎస్ఏ కరెన్సీ 315 డాలర్లు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 45 దిర్హామ్స్, క్వార్టర్ సెంట్రల్ బ్యాంకు 12 రియార్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యామిన్ 100 రియాల్స్, ఈజిప్టు 51పౌండ్స్, ఇరాక్ 25 దీనార్స్, లభ్యమయ్యాయి. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర,ఛైర్మెన్ ఐవి.రోహిత్, ఏసి. ఈరంకి.జగన్నాధరావు, పాలక మండలి సభ్యులు కొత్త.కొండబాబు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, పురోహితులు, అర్చకులు, నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి మాణిక్యాలరావు మీద లాఠీ ఛార్జ్, హౌస్ అరెస్ట్‌కు వ్యతిరేకంగా

# గాంధీ విగ్రహం వద్ద బి.జె.పి.నిరసన కార్యక్రమం



విశాఖపట్నం: మాజీ మంత్రి మాణిక్యాలరావు మీద లాఠీ ఛార్జ్, హౌస్ అరెస్ట్ చేసిన టీడీపీ ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేకంగా గురువారంనాడు భారతీయ జనతా పార్ట్ జీవీఎంసీ ఎదరున ఉన్న గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసనకు నగర అధ్యక్షులు ఎం నాగేంద్ర నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు ఎం నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ మంత్రి మాణిక్యాల రావుని లాఠీ ఛార్జ్ చేసి హౌస్ అరెస్ట్ చేయడం ఖండిస్తున్నాం అని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మి నారాయణని మరియు జివిఎల్ నరసింహరావుని పరామర్శించడానికి వస్తున్నా వారిని కూడా అడ్డుకోడం చూస్తుంటే ప్రజాస్వామ్యం ఈ రాష్ట్రంలో వుందా? అని ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో చైర్మన్ బాపి రాజు టీడీపీ పార్టీ నాయకులు చర్చలకు రావాలని పిలిచారు. అందుకుగాను బయలుదేరిన మాణిక్యాలరావు మీద పోలీసులతో దాడి చేయించి హౌస్ అరెస్ట్ చేయించారు అని అది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అలాగే తిరుమలలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు అమిత్ షా మీద టీడీపీ దాడికి టీడీపీ ప్రభుత్వం యొక్క దౌర్జన్యానికి నిదర్శనం అని తెలియచేసారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబుకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదు అని తెలియచేసారు. అభివృద్ధి కార్యక్రమాల చర్చకు ఎప్పుడైనా భారతీయ జనతా పార్టీ నాయకులు సిద్ధం అని తెలియచేసారు.

ఈ సందర్భంగా మీజ మాధవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి భారతీయ జనతా పార్టీ నాయకులు మాణిక్యాలరావు మీద జరిగిన దాడి హౌస్ అరెస్ట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని అన్నారు. తాడేపల్లిగూడం అభివృద్ధి కార్యక్రమాల మీద చర్చకు పిలిచి తిరిగి పోలీసులను పెట్టి అడ్డుకోడం వారిపై దాడి చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాశిరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్ , రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రకాష్ రెడ్డి, నరేంద్ర ప్రకాష్, రాజా బహదూర్, నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇ.వి.ఎం. అన్నింటిని

# ఇసిఐఎల్ మరియు బిఇఎల్ కంపెనీలకు పంపాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆర్ పి సిసోడియా జిల్లా కలెక్టర్‌లకు ఆదేశం



విశాఖపట్నం: 2013-14 సంవత్సరాలలో తయారైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషన్లు (ఇవిఎం) అన్నింటిని ఇసిఐఎల్ మరియు బిఇఎల్ కంపెనీలకు పంపాల్సిందిగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆర్ పి సిసోడియా జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎలక్టొరల్ రోల్స్ తదితరాలపై జిల్లాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఇవిఎంలకు బదులుగా అభివృద్ధిచెందిన టెక్నాలజీతో గల ఇవిఎంలను ఉపయోగించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఓటర్ల జాబితాకు సంబంధించి క్లెయిమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా తగు చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఇవిఎంలు ఉన్న గొడౌన్‌లను పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం నుండి తెరిచి వాటిన్నింటిని స్కాన్ చేయడం, ఫోటోలు తీసి ట్రాకింగ్ చేసే పనులను మొదలుపెడతామని దీనికి సంబంధించి సీనియర్ డిప్యూటీ కలెక్టర్‌కు బాధ్యతను అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం వీటన్నింటిని సంబంధిత కంపెనీలకు 15 రోజుల్లో పంపడం జరుగుతుందని సిఇఒకు తెలిపారు. 2019 ఓటర్ల లిస్టు రివిజన్‌కు సంబంధించి వచ్చిన క్లయిమ్స్ అండ్ అబ్జెక్షన్‌లను ఈ నెల 20వ తేదీలోగా డిస్పోజ్ చేయనున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఫారం 6లో 163944 రాగా, ఫారం 6ఎలో (ఎన్ఆర్ఐ)లో 186, ఫారం 7 తొలగింపులకు సంబంధించి 16,050, ఫారం 8 సవరణలకు సంబంధించి 8970, ఫారం 8ఎ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ కేంద్రాల మార్పుకు సంబంధించి 987 మొత్తం 1.99 లక్షల ఆన్ లైన్, ఆఫ్ లైన్ క్లయిమ్స్ వచ్చాయన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కార్యాలయం ఎలక్షన్ సూపరింటెండెంట్ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ పాలన అక్రమాల పుట్ట

- భూ కుంభకోణంలో సీబీఐ దర్యాప్తు జరపాలి
- అధికార పార్టీ నేతలకు క్లీన్ చిట్ ఇవ్వడం దారుణం
- రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది ● ఎన్నడూ లేని అవినీతి రాజ్యమేలుతోంది
- ప్రజలు అంతా గమనిస్తున్నారు ● రానున్నది రాజన్న రాజ్యమే
- వైసీపీ నగర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా॥ మళ్ల విజయ్ ప్రసాద్




విశాఖపట్నం: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విశాఖపట్నం భూ కుంభకోణంపై తక్షణమే సీబీఐ చేత విచారణ జరిపించాలని వైఎస్సార్‌సీపీ విశాఖపట్నం నగర అధ్యక్షు మళ్ల విజయ ప్రసాద్ డిమాండ్ చేశారు. మద్దిపాలెంలో గల పార్టీ కార్యాయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ భూ కుంభకోణంపై సీబీఐ విచారణ కోరితే రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని సిట్ చేత విచారణ చేపట్టారని, కానీ సిట్ నిజాలను బయట పెట్టకుండా అధికార పార్టీకి అనుకూంగా నివేదిక ఇచ్చిందని ఆరోపించారు.

విచారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నివేదికకు ప్రభుత్వం క్లీన్ చిట్ ఇవ్వడం దారుణమన్నారు. భూ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికార పార్టీకి చెందిన కీలక సూత్రధారులకు సిట్ క్లీన్‌చిట్ ఇచ్చేసిందన్నారు. రాష్ట్ర మానవ వనరు అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఆయన అనుచరలు, అధికార టీడీపీ ఎమ్మెల్యే పీలా గోవింద్, తదితరులతో సహా ఇతర నేతలు పాత్ర ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదును ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదన్నారు. విశాఖ భూకుంభకోణంలో మంత్రి గంటా శ్రీనివాసరావు పాత్ర ఉందని సాక్ష్యాత్తు అధికార పార్టీకి చెందిన మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడే స్వయంగా ఆరోపించారన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలను కూడా అధికారులకు అందజేశారన్నారు. అయితే, మంత్రి గంటా, ఆయన అనుచర బృందానికి భూము అవకతవకలు , ట్యాంపరింగ్‌తో సంబంధం లేదని తేల్చిచెప్పడంతో వారికి క్లీన్ చిట్ భించినట్లయిందన్నారు. ముఖ్యమంత్రి కుమారుడు, మంత్రి నారా లోకేశ్ కనుసన్నల్లోనే విశాఖ భూకుంభకోణం జరిగినట్లు ఆరోపణలు వెల్లివెత్తితే ఆయనకు కూడా క్లీన్ చిట్ ఇచ్చేసిందన్నారు. భూకుంభకోణంలో సిట్ లోకేష్ పేరులు తప్పించడంతో అనేక అనుమానాలు తలెత్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రజల్ని మోసగించకుండా సీబీఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే భూకుంభకోణంపై రీ ఎంక్వైరీ వేస్తామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే చెప్పారని గుర్తు చేశారు. విశాఖ భూ కుంభకోణాపై వైసీపీ ఆధ్వర్యంలో గత ఏడాది పెద్ద ఎత్తున ఆందోళను చేపట్టడం జరిగిందన్నారు. జీవీయంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ధర్నాలో పాల్గొన్న జగన్ తాము అధికారంలోకి రాగానే అధికార టీడీపీ నేతు తిన్నదంతా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే కక్కిస్తామని హెచ్చరించారన్నారు. తాము అధికారంలోనికి రాగానే తప్పుచేసిన వారంతా ఊచు లెక్కపెట్టడం ఖాయమన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో విశాఖ నగర సమన్వయకర్తలు కె.కె.రాజు (ఉత్తరం), డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి (దక్షిణం), వంశీకృష్ణ శ్రీనివాస్ (తూర్పు), అదీప్ రాజు (పెందుర్తి), తిప్పల నాగిరెడ్డి (గాజువాక), అక్రమాని విజయ నిర్మల (భీమిలి), నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, రొంగలి జగన్నాథం, తుల్లి చంద్రశేఖర్ యాదవ్, ఆళ్ల శివగణేష్, రెయ్యి వెంకట రమణ, పార్లమెంటరీ కల్చరల్ విభాగం అధ్యక్షురాలు రాధ, రాష్ట్ర అధికార ప్రతినిధులు కొయ్య ప్రసాదరెడ్డి, జాన్ వెస్లే, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్రాభిమానుల
# కలలకు ప్రతిరూపమే 'లక్కీ' బాయ్ లండన్

## బాయ్‌లండన్ దసరావళి విజేత సురేష్
## రానున్న పండగలకు మరిన్ని ఆఫర్లు



విశాఖ సిటీ : లక్కీ గ్రూప్స్ వారి ద్వారకానగర్ 'బాయ్ లండన్' షోరూంలో దసరావళి విజేతలకు లక్కీ డీప్ ద్వారా బహుమతులన ప్రకటించారు. మాజీ కార్పొరేటర్ కళ్లేపల్లి వెంకట సీతారామ రాజు (టాక్సీ రాజు) చేతుల మీదుగా డ్రాలో గెలుపొందిన లక్కీ విజేతను ప్రకటించారు. సీతంపేటకు చెందిన సురేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారి సురేష్ దసరా షాపింగ్‌లో భాగంగా బాయ్ లండన్ షోరూంలో కొనుగోలు చేశారు. లక్కీ కూపన్‌ను పూర్తి చేసి డ్రా బాక్స్‌లో వేయగా దసరా, దీపావళి మొత్తం షాపింగ్‌లలో కస్టమర్ల కూపన్లు అన్నీ కలిపి గురువారం డ్రా తీయగా, విజేతగా కూపన్ నెం. 3393 సుజ్‌కి ఇంట్రూడర్ బైక్‌ను గెలుపొందారు.

ఈ విషయాన్ని విజేత సురేష్‌కు ఫోన్ ద్వారా సమాచారమందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో లక్కీ బాయ్ లండన్ అధినేతలు జి. స్వామి, ఎస్. రత్తయ్య, జి. శ్రీనివాస్ మాట్లాడుతూ లక్కీ బాయ్ లండన్‌లో మగువలకు నచ్చే అన్ని రకాల నూతన వెరైటీల వస్త్రాలను యువతకు అందించడమే ముఖ్యోద్దేశమని అన్నారు.

వస్త్ర ప్రియులకు మార్కెట్ రేటుకంటే అతి తక్కువ ధరకు నాణ్యమైన బ్రాండెడ్ వస్త్రాలను అందించడమే తమ సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. రానున్న పండగలను దృష్టిలో పెట్టుకుని అన్ని వయస్సుల వస్త్ర ప్రేమికులకు ఎన్నో ఆఫర్లను, బహుమతులన, భారీ బంపర్ డ్రాలను ప్రకటించనున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీ-టీమ్ సీఈఓ వీరు మామ, తదితరులు పాల్గొన్నారు.

**దీపావళి పండగను పురస్కరించుకుని లక్కీ బాయ్ లండన్ అధినేతలు జి. స్వామి, ఎస్. రత్తయ్య, జి. శ్రీనివాస్‌లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు అందజేస్తున్న సాక్షి దినపత్రిక రీజనల్ మేనేజర్ (అడ్వర్టైజ్‌మెంట్) సిహెచ్. అరుణ్ కుమార్, సీనియర్ యాడ్ ఆఫీసర్ నిమ్మల వెంకట గోపాల కృష్ణ (గోపాల్)**




# వన్‌టౌన్‌లో
# ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



సాగర్‌నగర్ : ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం 26వ వార్డు వన్‌టౌన్ సైలాడ పైడితల్లి కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరాన్ని స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి గారి మనవడు ఎమ్.శ్రీ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా స్వర్గీయ డాక్టర్.ఎం.వి.వి.ఎస్.మూర్తి ఈ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారని,ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు.విశాఖ నగరంలోని అన్ని వార్డులలో 100 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు.ఇప్పటికే దాదాపు 5 వేల మందికి ఉచితంగా కళ్ళజోళ్లను పంపిణీ చేశామన్నారు.ఈ వైద్య శిభిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమత మవు తున్న స్థానికులుకు ఉచి తంగా వైద్య సేవలు పొందాల న్నారు. ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. గాజువాకలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం జ్వరంతో, కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 250 మందికి దంత పరీక్షలు, 220 మందికి కంటి వైద్య పరీక్షలు, 250 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు జి.సూర్యనారాయణ, కాళ్ళ ఆనంద్, పిల్లి వరలక్ష్మి,పిల్లిరమణ. ట్రస్ట్ నిర్వాహకులు లేళ్ళ కోటేశ్వరావు, ఆళ్ళ శ్రీనివాసరావు, పి.వి.రామారెడ్డి, శంకరావు, సనపల పాండు రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



### హత్యాయత్నంపై అవహేళనగా మాట్లాడుతున్నారు...

విశాఖ సిటీ: జననేత, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విశాఖ విమానాశ్రయంలో హత్యాయత్నం జరిగితే సీఎంతో సహా, అధికార పార్టీకి చెందిన మంత్రులు , నాయకుల అవహేళన చేస్తూ మాట్లాడటం దారుణమని నగర వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ అన్నారు. కోడి కత్తి.. మోడీ కత్తే అంటూ అవహేళనగా మాట్లాడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

జగన్‌పై హత్యాయత్నంపై సిట్ వేయడాన్ని కూడా వ్యతిరేకిస్తున్నామని, దీనిపై కూడా సీబీఐ ఎంక్వైరీ వెయ్యాల ని డిమాండ్ చేశారు. టీడీపీ నాలుగున్నర సంవత్సరాల పాలన అక్రమాల పుట్టగా సాగిందని, నిజాయతీ ఉంటే సీఎం తన పాలనపై సీబీఐ విచారణ కోరాని సవాల్ విసిరారు.

## కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్



అచ్యుతాపురం : కేంద్రప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ అన్నారు .గురువారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులతో సమావేశమయ్యారు .అయన మాట్లాడుతూ బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు .చంద్రబాబు పరిపాలన అవినీతిలో కూరుకుపోయిందన్నారు .అనంతరం పార్టీ నాయకులతో కలిసి బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరస్వామితో సమావేశమయ్యారు. ఈ కార్యాలయంలో యలమంచిలి నియోజకవర్గ బీజేపీ సమన్వయకర్త రాజన సన్యాసినాయుడు ,గొంతిన భక్తసాయిరాం ,మేరుగు కాసుబాబు ,రాజన రాజు ,పల్లి రాజుబాబు ,చోడిపల్లి తాతారావు తదితరులు పాల్గొన్నారు .

## ఐపీఎల్‌లో పేస్ బౌలర్లను తప్పించండి

### సీఓఏను కోరిన విరాట్ కోహ్లీ

ముంబయి: ఇంగ్లాండ్ వేదికగా వచ్చే ఏడాది ప్రారంభం కానున్న వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ.. క్రికెట్ పరిపాలకుల కమిటీ(సీఓఏ) ముందు ఓ విన్నపాన్ని ఉంచినట్లు బీసీసీఐ వర్గాల ద్వారా తెలిసింది. ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకొని రానున్న ఐపీఎల్ సీజన్‌లో భారత పేస్ బౌలర్లను తప్పించాలని విరాట్.. సీఓఏని కోరినట్లు తెలిసింది. షెడ్యూల్ ప్రకారం.. వచ్చే ఏడాది మే 30 నుంచి జూలై 14వరకూ ఇంగ్లాండ్‌లో వన్డే ప్రపంచకప్ జరగనుంది. మరోవైపు ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) కూడా వచ్చే ఏడాది ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభమై.. మే మూడో వారంలో ముగిసే అవకాశాలున్నాయి. ఈ క్రమంలో ఐపీఎల్‌కు, ప్రపంచకప్‌కు మధ్య చాలా తక్కువ రోజుల సమయం ఉండటంతో కోహ్లీ పేస్ బౌలర్ల విషయంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

# మహా కూటమికి ఓటమి తప్పదు

హైదరాబాద్: బీజేపీతో కలిసి పనిచేసేందుకు యువ తెలంగాణ పార్టీ నడుంకట్టింది. ఈమేరకు ఆ పార్టీ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డి, రాణి రుద్రమదేవీలు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌తో కలిసి చర్చలు జరిపారు. సమావేశం అనంతరం బీజేపీ తెలంగాణ అధ్యక్షులు లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ.. యువ తెలంగాణ పార్టీ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డి, రాణి రుద్రమ దేవీలు బీజేపీతో కలిసి పని చేస్తామని తెలిపినందుకు హృదయపూర్వక స్వాగతం చెబుతున్నామని తెలిపారు. వీలైతే కలిసి పోటీ చేస్తామని, అనేక సంఘాలు, చిన్న పార్టీలు కూడా సంప్రదిస్తున్నాయని వెల్లడించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని మహా కూటమికి, ఈ ఎన్నికల్లో మహా ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. తెలంగాణ భవిష్యత్తును మార్చే పార్టీ బీజేపీయేనని వ్యాఖ్యానించారు. అవినీతి, కుటుంబ రాజకీయాలు లేని పార్టీ ఏదైనా ఉంటే అది బీజేపీనేనని అన్నారు. టీడీపీ, కాంగ్రెస్ పొత్తుతో అమర వీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీని ఎదుర్కోలేక విష కూటములు వస్తున్నాయని విమర్శించారు. చంద్రబాబు ప్రవర్తిస్తున్న తీరు, విధానం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. గతంలో కలిసి పోటీ చేద్దామని కేసీఆర్‌తో చంద్రబాబు అన్న విషయాన్ని గుర్తు చేశారు.. ఇప్పుడు కాక పోయినా ఎన్నికల తర్వాత రెండూ కలిసే పార్టీలేనని విమర్శించారు.

**చంద్రబాబు ఫోటోతో కాంగ్రెస్ ప్రచారం..**

ఏపీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి ఫోటో పెట్టి కాంగ్రెస్ ఓట్ల డుగుతోంది.. ఇదీ కాంగ్రెస్ దుస్థితి అని లక్ష్మణ ఎద్దేవా చేశారు.

**LOANS / లోన్స్**
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# చిత్రభాను




## కర్త కర్మ క్రియ

### రివ్యూ

థ్రిల్లర్ చిత్రాలకు ఉండాల్సిన ప్రథమ లక్షణం.. చివరి క్షణం వరకూ ఉత్కంఠ రేపుతూ కథని చెప్పగలగడం. అలాంటి కథలే ఎంచుకోవాలి. లేదంటే ఆ ప్రయత్నమే మానుకోవాలి. ఎక్కడో ఏదో చిన్న పాయింట్ పట్టుకుని.. దాన్ని రెండు గంటలు సాగదీసి, చివర్లో ఓ ట్విస్టు పెడతానంటే ఒప్పుకొనే రోజులు కావివి. నాగు గవర దర్శకత్వంలో రూపొందిన 'కర్త కర్మ క్రియ' కూడా ఓ థ్రిల్లర్ చిత్రమే. మరి ఈ సినిమా ప్రేక్షకులను రెండు గంటల పాటు థియేటర్‌లో కూర్చోబెట్టగలిగిందా? వాళ్ల సహనాన్ని పరీక్షించిందా?

కథేంటంటే.. సిద్ధు (సమీర్) ఓ సెల్ ఫోన్ మెకానిక్. ఉండేది బస్తీలో. కానీ కలలు గాల్లో ఉంటాయి. మైత్రి (సహెర్ అఫ్సా) ని తొలి చూపులోనే ప్రేమిస్తాడు. ఇద్దరూ దగ్గరవుతున్న తరుణంలో మైత్రి అక్క దివ్య ఆత్మహత్య చేసుకున్న సంగతి సిద్ధుకు తెలుస్తుంది. ఈ విషయంలో తనకు సహాయం చేసిపెట్టమంటుంది మైత్రి. అయితే.. ఈ ఆత్మహత్యకూ, నగరంలో జరిగిన మరో రెండు ఆత్మహత్యలకు దగ్గరి సంబంధం ఉంటుంది. అవి ఆత్మహత్యలు కావని, వాటి వెనుక ఎవరో ఉన్నారన్న విషయం తెలుస్తుంది. మరి వాటికి కర్త, కర్మ, క్రియ ఎవరు? సిద్ధు వాళ్లని పట్టుకున్నాడా? ఈ కేసు విషయంలో రంగంలోకి దిగిన రవితేజ (రవివర్మ) ఎలాంటి ఆధారాల్ని సంపాదించాడు? అనేదే కథ.

ఎలా ఉందంటే: కథ చాలా సింపుల్‌గా ఉంది. మూడు ఆత్మహత్యలకు ఒక్కడే కర్త, కర్మ, క్రియ. అతన్ని పోలీసులు ఎలా పట్టుకున్నారన్నది పాయింట్. దీన్ని దర్శకుడు ఆసక్తికరంగా చెప్పడంలో విఫలమయ్యాడు. అసలు కథలోకి వెళ్లడానికే చాలా సమయం తీసుకున్నాడు. ఆ మాటకొస్తే... తొలి సగం వరకూ కథ అంగుళం కూడా ముందుకు కదలదు. దివ్య ఆత్మహత్య విషయంలో రవితేజకు నలుగురిపై అనుమానం వస్తుంది. ఆ నలుగురినీ ఎలా విచారించాడు? ఎలాంటి క్లూస్ పట్టుకున్నాడన్నది సెకండ్ హాఫ్‌లో తెలుస్తుంది. అయితే ఆ విచారణ ప్రక్రియ కూడా ఎలాంటి థ్రిల్లింగ్ కలిగించదు. చివర్లో ఏదైనా అద్భుతమైన ట్విస్ట్ వస్తుందేమో అనుకుంటే అదీ లేదు. సినిమా మొదలైన కొంతసేపటికి ఓ పాత్రపై ప్రేక్షకుడికి అనుమానం కలుగుతుంది. అదే మెల్లమెల్లగా బలపడుతూ వెళ్తుంది. చివరికి ఆ ఆత్మహత్యలకు కూడా ఆ పాత్రే కారణం అవుతుంది. మధ్యలోనే తేలిపోయిన ఈ క్రైమ్ స్టోరీని చివరి వరకూ లాక్కెళితే ఆసక్తి ఎలా ఉంటుంది..? పైగా పోలీసుల ఇన్వెస్టిగేషన్ కూడా కొండని తవ్వి ఎలుకను పట్టినట్టు సాగింది. కథలో చెప్పాలనుకున్న అంశాలు ఎక్కువ ఉండవు. దాంతో చెప్పిందే చెప్పి.. దర్శకుడు కూడా విసిగించేశాడు. చివరికి 'ఈజీ మనీ కోసం పాకులాడొద్దు... కష్టాలు పడతారు' అనే సందేశాన్ని ఇవ్వగలిగాడు.

ఎవరెలా చేశారంటే: నాయకా నాయికలు ఇద్దరూ కొత్తవారే. నటన కూడా దానికి తగినట్టుగానే సాగింది. సమీర్ ఓకే అనిపిస్తాడు. సెహర్ కొన్ని ఫ్రేముల్లో చూడ్డానికి బాగుంది. సెకండ్ హాఫ్ మొత్తం రవివర్మదే. ఈ సినిమాలో తనే హీరో అనుకోవాలి. కాదంబరి కిరణ్, కాశీ విశ్వనాథ్, జయప్రకాశ్ రెడ్డి చిన్న చిన్న పాత్రల్లో కనిపిస్తారు. తక్కువ బడ్జెట్‌లో తీసిన సినిమా ఇది. అయితే ఉన్నంత వరకూ క్వాలిటీ బాగానే ఉంది. పాటల్లో ఏవీ గుర్తుండవు. ఇలాంటి కథల్లో పాటల్ని వీలైనంత వరకూ పక్కన పెట్టాలి. ఆ ప్రయత్నం జరగలేదు. నాగు గవర ఎంచుకున్న కథ చాలా చిన్నది. రెండు గంటల పాటు ప్రేక్షకుడ్ని కూర్చోబెట్టే సత్తా మాత్రం ఈ కథకు లేదు.




## ఇదేనా ప్రజా పాలన!

- వన్‌టౌన్ సమస్యలను గాలికి వదిలేసిన పాలకులు
- దిగువ రెల్లి వీధిలో సమస్యల విలయతాండవం
- 23వ వార్డులో రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో డా. పీవీఆర్



పూర్ణామార్కెట్: ప్రజా పాలనలో ముందున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రజా పాలకులు పాత నగరాన్ని పూర్తిగా విస్మరించారని వన్‌టౌన్‌లో ప్రజా సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని ప్రజాపాలన అంటే ఇదేనా అంటూ అధికార ప్రభుత్వాన్ని ప్రశ్నించే నాధుడే కరువయ్యాడని దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి ప్రశ్నించారు. గురువారం 23వ వార్డులో వార్డు అధ్యక్షుడు అలమండ విజయకుమార్ ఆధ్వర్యంలో జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో భాగంగా గడప గడపకూ జగనన్న నవరత్నాలు 148,150 బూత్ ఏరియాలలో ఏవిఎన్ కాలేజ్ డౌన్, దిగువ రెల్లి వీధి ప్రాంతాలలో నిర్వహించారు. ముందుగా స్థానికంగా ఉన్న రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడప గడపకూ వెళ్లి ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జగనన్న అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమం కొరకు ప్రవేశపెట్టబోయే నవరత్నాలపై ప్రతీ ఒక్కరికీ విపులంగా వివరిస్తూ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ ఈ ప్రాంతాలలో ప్రజలకు సరైన మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని, చిన్నారుల నుంచి వయో వృద్ధుల వరకు వారి వారి సమస్యలు వింటుంటే అసలీప్రాంతంలో అధికార యంత్రాంగం, ప్రభుత్వ ప్రతినిధులు పని చేస్తున్నాయా అనే అనుమానం కలుగుతోందన్నారు. ప్రజా సంక్షేమం కోసమే పదవులను చేపట్టిన ప్రభుత్వ పెద్దలు అధికారం చేపట్టాక సామాన్య ప్రజలను విస్మరించడం ఎంత వరకు సమంజసమని ఆయన అన్నారు.

స్థానికంగా డ్రైనేజీ సమస్య, పొల్యూషన్, కనీసం మూడు అడుగులకు మించి రోడ్లు లేకపోవడంతో చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ఎలా మనుగడ సాగిస్తారోనని ఆయన వాపోయారు. ఈ దక్షిణ నియోజకవర్గ ప్రజలకు తగు న్యాయం జరగాలంటే రాజన్న రాజ్యం తీసుకువచ్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, రాబోయే రోజుల్లో జననేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాడే ప్రతీ పేదవాడి కష్టాలు గట్టెక్కుతాయని డాక్టర్ రమణమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు మసిపోగు రాజు, కాకి పద్మ, కోరుకొండ రాజు, ఎస్. పద్మ, ప్రధాన శత్రువు, చిన్న సాయిబాబా, సూర్యప్రసాద్, జమీల్, బంగార సుబ్బారావు, గొంపా భాను, సనపల రవీంద్ర భరత్, నాగభూషణం, శివ, బోని దేవ, ఆదివిష్ణు, బుజ్జి, యాసిన్ బాబా, కనకా రెడ్డి, రాము, ప్రభ మరియు అధిక సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు.



## మావోయిస్టులు రెచ్చిపోయారు

### బస్సుపై దాడి .. జవాన్ సహా ఐదుగురి మృతి .. ముగ్గురుకి తీవ్ర గాయాలు

రాయ్‌పూర్: అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు మరోసారి రెచ్చిపోయారు. దంతెవాడ జిల్లాలోని బచేలీ సమీపంలో ఓ బస్సుపై బాంబు దాడికి దిగారు. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో సీఐఎస్ఎఫ్ జవాన్ కూడా ఉన్నారు. మరో ముగ్గురు గాయపడ్డారు. వీరిని ఆసుపత్రికి తరలించారు. నాలుగు రోజుల్లో రాష్ట్రంలో తొలిదశ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా మావోయిస్టుల దాడి అధికారులకు సవాల్‌గా మారింది.

కాగా.. దంతెవాడలో మావోయిస్టులు దాడి చేయడం పది రోజుల్లో ఇది రెండోసారి. అక్టోబరు 30న మీడియా వర్గాలపై మావోయిస్టులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల ఏర్పాట్లపై కవరేజ్‌కు వెళ్లిన దూరదర్శన్ సిబ్బందిపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో దూరదర్శన్ కెమెరామెన్ అచ్యుతానంద్ మృతిచెందారు. వారికి భద్రతగా వెళ్లిన ముగ్గురు భద్రతాసిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు.

ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిలో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న 8 జిల్లాల్లోని 18 అసెంబ్లీ స్థానాలకు నవంబరు 12న తొలి దశ ఎన్నికలు జరగనున్నాయి. మిగతా 72 నియోజకవర్గాలకు నవంబరు 20న పోలింగ్ నిర్వహించనున్నారు. కాగా.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ శుక్రవారం ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించనున్నారు. వారి పర్యటనకు ఒక్క రోజు ముందే మావోయిస్టులు దాడికి పాల్పడటం గమనార్హం.

## మాజీ మంత్రి మాణిక్యాలరావు గృహ నిర్బంధం

తాడేపల్లి గూడెం: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో తెదేపా, భాజపా నేతల మధ్య మాటల యుద్ధం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. బహిరంగ చర్చకు ఇద్దరు నేతలు సిద్ధం కావడంతో అప్రమత్తమైన పోలీసులు పట్టణంలో 144 సెక్షన్ విధించి బలగాలను మోహరించారు. బహిరంగ చర్చకు సిద్ధమని సవాళ్లు విసురుకున్న మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజులను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. గత కొద్ది రోజులుగా మాణిక్యాలరావు, జిల్లా పరిషత్ ఛైర్మన్, తెదేపా నేత ముళ్లపూడి బాపిరాజుల మధ్య తీవ్ర స్థాయిలో విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. ఇద్దరి మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. పరిస్థితి తీవ్ర పరిణామాలకు దారి తీసే ప్రమాదముందని గ్రహించిన పోలీసులు నేతలిద్దరినీ గృహ నిర్బంధం చేశారు.

## హైకోర్టు నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలి

అమరావతి:నవ్యాంధ్ర రాజధానిలో అమరావతిలో హైకోర్టు నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. డిసెంబర్ 15వ తేదీ లోగా హైకోర్టు భవనాల నిర్మాణం పూర్తిచేస్తామని ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తెలిపిన నేపథ్యంలో మంత్రి నారాయణ హై కోర్ట్ కన్‌స్ట్రక్షన్ పనుల పురోగతిని స్వయంగా పరిశీలన చేశారు.

పనులు అత్యంత వేగవంతంగా పూర్తిచేయాలంటూ అధికారులకు సూచించిన మంత్రి నారాయణ నాణ్యతను విస్మరించవద్దని హెచ్చరించారు.

ఈ క్రమంలో నిర్మాణ గోడలు, జాయింట్ కమ్మీలు, పిల్లర్స్ నిర్మాణాల పనులు పరిశీలించిన మంత్రి నారాయణ నాణ్యతలేదని గుర్తించిన పిల్లర్స్ తొలగించి మళ్ళీ నిర్మించాలని అధికారులకు సూచించారు.

అనంతరం కోర్టు ప్రాంగణంలో శరవేగంగా నిర్మితమవుతున్న కార్ పార్కింగును భవనాన్ని మంత్రి నారాయణ పరిశీలించి పనులు సాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన విచారణలో తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు విభజనకు సుప్రీం కోర్టు సానుకూలత తెలిపిన సంగతి తెలిసిందే.

డిసెంబర్ 15వ తేదీ తర్వాత నోటిఫికేషన్ విడుదలకు ఉత్తర్వులు జారీ చేస్తామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది.

## స్క్రిప్ట్ సిద్ధం కాలేదు.. అందుకే జగన్ మౌనం



విజయవాడ: కర్ణాటక ఫలితాలతో భాజపా నేతల నోళ్ల మూగబోయాయని తెదేపా అధికార ప్రతినిధి, ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న విమర్శించారు. విజయవాడలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బళ్లారిలో భాజపా చిత్తుగా ఓడటానికి సీఎం చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్ర ప్రజలకు ప్రధాని మోదీ చేసిన అన్యాయాన్ని ఎదిరిస్తూ చంద్రబాబు ధైర్యంగా ఎదురు తిరిగారని చెప్పారు. కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ దత్త పుత్రుడు గాలి జనార్ధన్ రెడ్డి కోసం సీబీఐ వేట ప్రారంభించిందని.. అధికారులు ఎక్కడెక్కడో తిరగకుండా వైకాపా అధినేత జగన్ లోటస్‌పాండ్‌కు వెళితే సరిపోతుందని ఆయన ఎద్దేవా చేశారు. తనకు జగన్ దేవుడిచ్చిన తమ్ముడని గతంలో గాలి జనార్ధన్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. కోడికత్తి దాడి విషయంలో ఇంత రాద్ధాంతం జరిగినా జగన్ నోరు మెదపకపోవటం దారుణమని ఆయన విమర్శించారు. దిల్లీ స్థాయిలో ఆయన మాట్లాడాల్సిన స్క్రిప్ట్ సిద్ధం కాకపోవడంతో జగన్ మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. 2019 ఎన్నికల్లో ఏపీలో భాజపాకు కొమ్ము కాస్తున్న నేతల డిపాజిట్లు గల్లంతవడం ఖాయమని బుద్ధా జోస్యం చెప్పారు.

## 96 ఏళ్ల టాపర్‌కి ల్యాప్‌టాప్



తిరువనంతపురం:కేరళ ప్రభుత్వం నిర్వహిస్తున్న అక్షరాస్యత మిషన్‌లో భాగంగా అక్షర లక్ష్యం పథకంలో చేరిన 96 ఏళ్ల కార్తియాయని అమ్మ అనే ఓ బామ్మ... ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో నూటికి 98 మార్కులు సాధించి దేశ వ్యాప్తంగా వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. చదవుకోవాలనే ఆసక్తి ఉంటే వయసు అడ్డంకి కానే కాదని నిరూపించిన ఆమెకు ఆ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సి.రవీంద్ర నాథ్ ల్యాప్‌టాప్‌ను బహుమతిగా ఇచ్చారు. తనకు కంప్యూటర్ నేర్చుకోవాలని ఉందని ఆమె ఇటీవల తెలిపింది. దీంతో ఆలప్పుషా జిల్లాలోని ఆమె ఇంటికి వెళ్లిన సదరు మంత్రి... ఈ బహుమతిని అందించారు.

అంతకు ముందు రవీంద్ర నాథ్ స్వయంగా షాపుకి వెళ్లి డెల్ కంపెనీకి చెందిన ఈ రూ.25,000 ఖరీదైన ల్యాప్‌టాప్‌ను కొన్నారు. దాన్ని బామ్మకు ఇచ్చి ఓపెన్ చేయించిన తరువాత.. ఆమె తన పేరుని ఆంగ్లంలో టైప్ చేసి చూపించడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తన కుటుంబ సభ్యులు, మంత్రి, ప్రభుత్వాధికారుల మధ్య కూర్చొన్న ఆమె.. ల్యాప్‌టాప్ పని తీరును గురించి తెలుసుకుంది. కాగా, తాను పరీక్ష రాసే సమయంలో కొద్దిగా కూడా కాపీ కొట్టలేదని ఆమె మీడియాకు తెలిపింది. తన కుటుంబంలోని వారు కూలీలుగా పనిచేస్తూ బతుకుతున్నారని, తాను తన పిల్లలు, మనవళ్లు, ముని మనవళ్లతో కలిసి బతుకుతున్నానని ఆమె చెప్పింది. ఆమె సాధించిన ఘనతపై ప్రశంసల వర్షం కురిపించిన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఆమెను ఇటీవల సత్కరించిన విషయం తెలిసిందే. కాగా, ఇటీవల కేరళ ప్రభుత్వం నిర్వహించిన ఈ పరీక్షను మొత్తం 43,330 మంది రాశారు. ఇందులో చదవడం, రాయడం, గణితశాస్త్ర ప్రాథమిక నైపుణ్యాలు వంటి అంశాలపై అభ్యర్థులను పరీక్షించారు.